News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :128 | ఖమ్మం | బుధవారం, జూన్ 26, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad





# మోయలేనంత భారముంది!

## ఎంత కష్టమైనా భరిస్తా: చంద్రబాబు


'రాష్ట్రంలో పరిస్థితులు మీరు అనుకున్నంత ఆశాజనకంగా ఏమీ లేవు. ఖజానా ఖాళీగా ఉంది. మోయలేనంత భారముంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఎలా పరిపాలిస్తావని అందరూ అంటున్నారు. నాకు మనోధైర్యం ఉంది. కష్టాలు చూసి పారిపోయేవాడిని కాను. ఎంత కష్టమైనా పడతా.. ఎంత భారమైనా మోస్తా' -చంద్రబాబు

- పరిస్థితులు ఆశాజనకంగా లేవు.. ఖజానా ఖాళీ
- కష్టాలు చూసి పారిపోయేదే లేదు
- రాష్ట్ర ప్రజల భవిష్యత్ తిరగరాయబోతున్నాను
- అప్పులు, అక్రమాలపై 7 శ్వేత పత్రాలు
- ఇచ్చిన హామీల మేరకు ఐదు సంతకాలు
- పాస్‌పుస్తకాలపై ఇక జగన్ బొమ్మలుండవు
- మళ్లీ జన్మ ఉంటే కుప్పం ముద్దుబిడ్డగానే పుడతా
- సొంత నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ఉద్ఘాటన
- హంద్రీ-నీవా కుప్పం బ్రాంచ్ కెనాల్ పరిశీలన

వివరాలు 2లో..

# ఆగని వలసలు..

## ఢిల్లీలో జాయినింగ్.. ఫాం హౌస్ లో మీటింగ్?



- ఆగమవుతున్న గులాబీ పార్టీ
- రోజుకొకరు కండువా కప్పుకుంటున్రు
- ఐదు రోజుల్లో ముగ్గురు జంప్!
- కాంగ్రెస్ లోకి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం?
- ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న మహిపాల్ రెడ్డి
- ఫాంహౌస్ మీటింగ్ కు ఎమ్మెల్యేలు బండారు, కాలేరు, సుధీర్ రెడ్డి, మర్రి డుమ్మా
- రేపు ఎవరుంటారో..? ఎవరు మారుతారో..?
- ప్రతి ఎమ్మెల్యేపైనా అనుమానం!

సీకే న్యూస్ హైదరాబాద్ : రోజుకో ఎమ్మెల్యే పార్టీ మారు తుండటంతో గులాబీ బాస్ ఉక్కిరిబిక్కి రవుతున్నారు. ఐదు రోజుల వ్యవధిలో ముగ్గురు ఎమ్మెల్యేలు హస్తంగూటికి చేరారు. రేపు ఎవరు పార్టీ మారతారనే చర్చ బహిరంగంగానే సాగుతోంది. ఈ నేపథ్యంలో ఫాంహౌస్ లో సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేలతో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్ కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గైర్హాజరయ్యారని తెలుస్తోంది. ఇదే సమయంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఢిల్లీలో ఉండటంతో ఆయన ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ లో చేరబోతున్నారని సమాచారం అందుతోంది.

**ఐదు రోజుల్లో ముగ్గురు**

శుక్రవారం మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిన విషయం తెలిసిందే. మరుసటి రోజు రాత్రి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హస్తం గూటికి చేరారు. ఇవాళ పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సైతం ఢిల్లీ వెళ్లారు. ఆయన కూడా కాసేపట్లో కాంగ్రెస్ లో చేరతారని తెలుస్తోంది. ఇప్పటి వరకు దానం నాగేందర్(ఖైరతాబాద్), కడియం శ్రీహరి( స్టేషన్ ఘన్ పూర్), తెల్లం వెంకట్రావు(భద్రాచలం), పోచారం శ్రీనివాస్ రెడ్డి(బాన్సువాడ), సంజయ్ కుమార్(జగిత్యాల) కాంగ్రెస్ లో చేరారు. 25 మంది కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారనే చర్చ నేపథ్యంలో ఐదుగురు పార్టీ మారటంతో మిగతా 20 మంది ఎవరన్నది ఆసక్తికరంగా మారింది.

**బాయికాడ మీటింగ్**

ఒక్కక్కరుగా పార్టీని వీడుతుండటంతో గులాబీబాస్ కేసీఆర్ రంగంలోకి దిగారు.. వలసల నియంత్రణలో భాగంగా ఇవాళ ఫాంహస్ లో ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్ కు బండారు లక్ష్మారెడ్డి (ఉప్పల్) కాలేరు వెంకటేశ్(అంబర్ పేట) మలిపెద్ది సుధీర్ రెడ్డి (ఎల్బీనగర్), మర్రి రాజశేఖర్ రెడ్డి(మల్కాజ్ గిరి) దుమ్మా కొట్టారని తెలుస్తోంది. వివరాలు 2లో..

## మానకొండూరు ఎమ్మెల్యేకు హార్ట్‌స్ట్రోక్?



రెండు రోజుల కిందట కవ్వంపల్లికి అస్వస్థత

ఆసుపత్రిలో చేరిన సత్యనారాయణ

సీకే న్యూస్ హైదరాబాద్ : కరీంనగర్ జిల్లా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు స్వల్పగుండెపోటుకు గురయ్యారు. రెండురోజుల కిందట ఎమ్మెల్యే సత్యనారా యణ అస్వస్థతకు గురయ్యారు. వివరాలు 2లో..

# నాకు విపక్ష నేత హోదా ఇవ్వాల్సిందే!

బెదిరించే ధోరణిలో జగన్ లేఖ.. ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని సంకేతాలు

ఆ హోదా ఇస్తేనే ప్రజా సమస్యలపై నిలదీసే వీలుంటుందట!

1984లో టీడీపీ నేత ఉపేంద్రకు లోక్‌సభలో విపక్ష నేత పదవి ఇచ్చారు

ఉమ్మడి అసెంబ్లీలో పీజేఆర్‌కూ ఇచ్చారు.. 'పది శాతం' నిబంధన ఎక్కడా లేదు


స్పీకర్ అయ్యన్నకు జగన్ లేఖ.. అందులోనే అనేక అసత్యాలు, అర్ధసత్యాలు

నాడు ఉపేంద్ర లోక్‌సభ సభ్యుడే కాదు.. పీజేఆర్‌కు సీఎల్పీ నేతగానే గుర్తింపు



సీకే న్యూస్ హైదరాబాద్ : అసెంబ్లీలో తనకు ప్రతిపక్ష నేత హోదా కల్పించాలని మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి స్పీకర్ అయ్యన్న పాత్రుడికి లేఖ రాశారు. లేదంటే సభకు వచ్చి ఉపయోగం ఉండదని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవలి ఎన్నికల్లో వైసీపీకి అసెంబ్లీలో 11 స్థానాలే దక్కాయి. సభలో ఆ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా, జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా లభించాలంటే కనీసం పది శాతం సీట్లలో అంటే.. 18 స్థానాల్లో విజయం సాధించాలి. కానీ ఏడు స్థానాలు తగ్గాయి. దీంతో స్పీకర్ ఆయన్ను సభలో వైసీపీ శాసనసభాపక్ష నేతగా గుర్తిస్తారు తప్ప.. వివరాలు 2లో..

## సభలో హుందాగా ప్రవర్తిద్దాం



మన నడవడిక, చర్చలు మన్ననలు పొందాలి

అసెంబ్లీలో ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలింపజేద్దాం

పార్టీ శ్రేణులను బలోపేతం చేసే బాధ్యత మీదే

జనసేన ఎమ్మెల్యేలకు డిప్యూటీ సీఎం పవన్ నిర్దేశం

నియోజకవర్గాల్లో 'జన వాణి' చేపట్టాలని సూచన

సభా వ్యవహారాలపై వారికి అవగాహన కార్యక్రమం

వివరాలు 2లో..

## కేసీఆర్ కనుసన్నల్లోనే ఎమ్మెల్యేల ఫిరాయింపు



ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి ఆయనే పంపిస్తున్నరు


ఢిల్లీలోనే సీఎంకు క్యాంపు కార్యాలయం

వివరాలు 2లో..

## పోచారం లాంటి వారు పార్టీ మారితే వచ్చే నష్టమేమీ లేదు... వాటిని పట్టించుకోవద్దు

- వైఎస్ హయాంలో ఇలాంటివి ఎన్ని జరిగినా భయపడలేదని వ్యాఖ్య
- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయన్న కేసీఆర్
- ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శ

వివరాలు 2లో..



సీకే న్యూస్ హైదరాబాద్ : పోచారం శ్రీనివాస్ రెడ్డి లాంటి వారు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చిన నష్టమేమీ లేదని... అలాంటి వాటిని పట్టించుకోవద్దని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు.

## ఆసక్తికరంగా లోక్ సభ స్పీకర్ ఎన్నిక... ఎన్డీయేకి మద్దతు పలికిన వైసీపీ!

లోక్ సభ స్పీకర్ ఏకగ్రీవానికి అడ్డంకులు

స్పీకర్ అభ్యర్థిని బరిలో దించనున్న ఇండియా కూటమి

ముందు జాగ్రత్తగా తటస్థ పార్టీల మద్దతు కోరుతున్న ఎన్డీయే

లోక్ సభలో వైసీపీకి నలుగురు సభ్యులు



సీకే న్యూస్ హైదరాబాద్ : ఈసారి లోక్ సభ స్పీకర్ ఎన్నిక వ్యవహారం ఏకగ్రీవం అయ్యే అవకాశాలు కనిపించడంలేదు. ఎన్డీయే అభ్యర్థిగా ఓం బిర్లా మరోసారి స్పీకర్ పదవి చేపట్టేందుకు నామినేషన్ వేయగా... ఇండియా కూటమి తరఫున కేరళ ఎంపీ సురేశ్ బరిలో దిగుతారని తెలుస్తోంది. ఇండియా కూటమి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో, ఎన్డీయే కూటమి అప్రమత్తమైంది. పలు పార్టీలను బయటి నుంచి మద్దతు అందించాలని ఎన్డీయే విజ్ఞప్తి చేస్తోంది. ఎన్డీయేకి లోక్ సభలో 293 మంది ఎంపీల బలం ఉండగా, లోక్ సభ స్పీకర్ ఎన్నిక నేపథ్యంలో తటస్థ పార్టీలను వివరాలు 2లో..

# మోయలేనంత భారముంది!

రాష్ట్ర ప్రజల భవిష్యత్‌ను తిరగరాయబోతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తొలిసారిగా తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో రెండ్రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం వచ్చారు. భారీవర్షం కురుస్తున్నా.. కుప్పం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో యువత, మహిళలు, బలహీన వర్గాలకు అవకాశమిచ్చామని.. 164 మంది కూటమి అభ్యర్థులను ప్రజలు ఎమ్మెల్యేలుగా గెలిపించారని తెలిపారు. వైసీపీ ఉంటే తమకు భవిష్యత్ ఉండదని వారు భయపడ్డారని చెప్పారు. కొత్త కేబినెట్‌లో 8 మంది బీసీలకు మంత్రులుగా స్థానం కల్పించామన్నారు. ప్రమాణం చేసిన వెంటనే పోలవరం, అమరావతిని సందర్శించానని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు 5 హామీలపై సంతకం చేశానన్నారు. ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి, నాసిరకం మద్యం అమ్మకాలు, భూగర్భ ఖనిజాల వంటి 7 అంశాలపై త్వరలో శ్వేతపత్రాలను విడుదల చేస్తామని తెలిపారు. వృద్ధులకు పింఛన్లను ప్రవేశపెట్టిందే ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. రూ.4 వేలకు పెంచిన పింఛన్ మొత్తాన్ని ఒకటో తేదీనే ఇంటికొచ్చి ఇస్తామన్నారు. 'ప్రభుత్వం చేసే మంచి పనులకు ప్రజలు తోడు ఉండాలి. గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు మోసం. ఇచ్చిన హామీ మేరకు ఆ చట్టాన్ని రద్దు చేస్తున్నాం. మీ పట్టాదార్ పాస్‌పుస్తకాలపై జగన్ ఫొటో తీసేసి, మళ్లీ రాజముద్రతో పంపిణీ చేస్తాం. త్వరలో 283 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తాం' అని వివరించారు.

**ఏడాదిలోగా కుప్పానికి హంద్రీనీవా జలాలు**

సొంత నియోజకవర్గానికి సీఎం అనేక హామీలిచ్చారు. ఏడాదిలోగా నియోజకవర్గానికి హంద్రీ-నీవా కుప్పం బ్రాంచి కెనాల్ ద్వారా నీళ్లు తెస్తానన్నారు. 'మళ్లీ జన్మంటూ ఉంటే కుప్పం ముద్దుబిడ్డగానే పుడతాను. నేను మొత్తం 9 సార్లు ఎమ్మెల్యేగా గెలిస్తే.. 8 సార్లు కుప్పం నుంచే గెలిపించారు. వచ్చే ఐదేళ్లలో వారి రుణం తీర్చుకుంటా. ప్రజాక్షేత్రంలోకి వెళ్లేముందు మీ ఆశీస్సుల కోసం వచ్చాను. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ, రింగు రోడ్డు, కార్గో విమానాశ్రయం, కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేస్తా' అని తెలిపారు.

**నా మెజారిటీ 48 వేలేనా?**

'ఓట్లు.. గుద్దారు. అంతా వన్ సైడ్. రాష్ట్రమంతా ఒక ఊపు ఊపింది. కానీ కుప్పంలో 48 వేలేనా' అని నియోజకవర్గ ప్రజల ఎదుట చంద్రబాబు ఆవేదన వ్యక్తంచేశారు. బహిరంగ సభలో ఆయన ప్రసంగం హఠాత్తుగా టీడీపీ కూటమి ప్రభజనంవైపు మళ్లింది. 'గాజువాకలో 95 వేలు మెజారిటీ. భీమిలిలో 92 వేలు.. మునుపెన్నడూ గెలవని మంగళగిరిలో లోకేశ్‌కు 91 వేల మెజారిటీ.. పవన్ కల్యాణ్‌కు 71 వేలు. నేనే ఆశ్చర్యపోయాను. రాష్ట్రమంతా టీడీపీ సునామీ. మరి ఇక్కడెంత.. 48 వేలా' అంటూ అంతటితో ఆపేశారు. పోస్టల్ బ్యాలెట్ వన్ సైడ్ అయిందని.. మహిళలు, బీసీలు కూడా ఏకపక్షంగా వేశారని చెప్పారు. ప్రజలకు మంచి చేస్తే గుర్తు పెట్టుకుంటారని, తాత్కాలికంగా కాకపోయినా, దీర్ఘకాలంలో అటువంటివారికి మంచే జరుగుతుందని అన్నారు. 'మా ఇంట్లో ఆడవాళ్లు ఎప్పుడైనా బయటకు రావడం చూశారా? భువనేశ్వరి వచ్చి ప్రచారం చేసింది. వీళ్లు చేసిన అరాచకానికి తప్పలేదు' అని ఆవేదన వ్యక్తం చేశారు.

**సీఎంకు ఘనస్వాగతం..**

ఐదేళ్ల తర్వాత సీఎం హోదాలో కుప్పం వచ్చిన చంద్రబాబుకు ఘన స్వాగతం లభించింది. ఆయన్ను చూసేందుకు జనం పోటెత్తారు. పీఈఎస్ మెడికల్ కాలేజీలో హెలిప్యాడ్ వద్ద జిల్లా నాయకులు, అధికారులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డుమార్గాన బయల్దేరి శాంతిపురం మండలం కడపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న తన ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. అదే మండలం జల్లిగానిపల్లె, చిన్నారిదొడ్డి గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న కుప్పం బ్రాంచ్ కెనాల్‌ను పరిశీలించారు. అక్కడి నుంచి కుప్పం వస్తుండగా తుమ్మిసి రోడ్డు వద్ద చంద్రబాబును చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. ఆయన కాన్వాయ్ ఆపి వాహనంలో నుంచి దిగి వారిని ఆప్యాయంగా పలకరించారు. ఆయన వెంట రవాణా మంత్రి రాంప్రసాద్‌రెడ్డితో పాటు ఎమ్మెల్సీ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

**రాజధానికి డ్వాక్రా మహిళల భారీ విరాళం**

రాజధానినిర్మాణానికి చిత్తూరు జిల్లాకు చెందిన గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల్లోని 4.30 లక్షల మంది మహిళల తరఫున సీఎం చంద్రబాబుకు రూ.4.50 కోట్ల మెగా చెక్కును అందించారు. అలాగే రాజధాని కోసం ఆనందరెడ్డి రూ.5 లక్షలు, కిరణ్‌కుమార్ రూ.లక్ష చొప్పున చెక్కులు అందించారు.

# సభలో హుందాగా ప్రవర్తిద్దాం

'మనపై ప్రజలు ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉన్నారు. పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీలతో, వంద శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిపించి శాసనసభకు పంపించారు. వారి ఆశలు, ఆకాంక్షలను సభలో ప్రతిఫలింపచేద్దాం' అని జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్దేశించారు. అసెంబ్లీ వ్యవహారాలు, నియమావళి, సంప్రదాయాలపై జనసేన పార్టీ ఎమ్మెల్యేలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ పార్టీ నుంచి గెలిచిన వారిలో ఎక్కువ శాతం శాసనసభ వ్యవహారాలకు కొత్తవారేనని, అందరం సభ నియమావళి, సంప్రదాయాలపై అవగాహన తెచ్చుకోవడంతో పాటు వాటిని పాటించి, గౌరవించాలని సూచించారు. 'సభలో హుందాగా ప్రవర్తించాలి. మన నడవడిక, చర్చించే విధానం ప్రజల మన్ననలు పొందాలి. తొలి 100 రోజులు పాలనాపరమైన విషయాలపై అవగాహన, అధ్యయనంపై దృష్టిపెట్టాలి. ప్రభుత్వ శాఖలు, పథకాలు, వాటి అమలు తీరును అధ్యయనం చేయాలి. ఆ తరువాత మీరు చేసే చర్చలు ఎంతో బలంగా ఉంటాయి. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలి. ప్రజా సంక్షేమం, అభివృద్ధి సమంగా సాగాలి. గ్రామస్థాయిలో మౌలిక వసతుల కల్పన ఎంతో అవసరం. శాంతిభద్రతల పరిరక్షణలో ఎక్కడా రాజీపడొద్దు. మహిళల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. గంజాయి, డ్రగ్స్ ముఠాలు, బ్లేడ్ బ్యాచ్‌ల నుంచి యువతను కాపాడుకోవాలి' అని పవన్ పేర్కొన్నారు. ఇలాంటి ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. సభలో విషయాన్ని చెప్పేటప్పుడు భావ తీవ్రత ఉండొచ్చని, భాష సరళంగా, మర్యాదపూర్వకంగా ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు, ఉద్యోగులతో మాట్లాడేటప్పుడు, చర్చల్లో పరుష పదజాలం వాడొద్దని, ప్రజలతో గౌరవంగా ఉంటూ వారి బాధలు, సమస్యలను జాగ్రత్తగా వినాలని' ఆయన సూచించారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు అభినందన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించామని, ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టి, గెలుపు కోసం సహకరించిన కూటమి నాయకులను అభినందించాలని ఆదేశించారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో నిస్వార్థంగా పని చేసిన జనసైనికులు, వీర మహిళలు, సభల్లో వలంటీర్లుగా పనిచేసిన వారికోసం ప్రత్యేకంగా

కృతజ్ఞత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పార్టీ శ్రేణులను బలోపేతం చేసే బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని పేర్కొన్నారు. పార్టీ తరఫున చేసిన జనవాణి కార్యక్రమం ఎంతో విజయవంతమైందని, నియోజకవర్గ స్థాయి లో కూడా ప్రతినెలా జనవాణి చేపట్టాలని పార్టీ ఎమ్మెల్యేలను పవన్ ఆదేశించారు. కాగా, విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేలా పనిచేసి దేశం మెచ్చేలా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థకు సొబగులు అద్దుతామని పవన్‌కల్యాణ్ అన్నారు. మంగళవారం ఆయనను కలిసిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉద్యోగ సంఘాల నేతలతో మాట్లాడారు.

# నాకు విపక్ష నేత హోదా ఇవ్వాల్సిందే!

- మొదటి పేజి తరువాయి

ప్రతిపక్ష నేతగా గుర్తించే వీలు లేకుండా పోయింది. అయినా సరే... తనకు విపక్ష నేత హోదా ఇవ్వాల్సిందేనని.. లేదంటే అసెంబ్లీకి రానన్నట్లుగా బెదిరించే ధోరణిలో జగన్ స్పీకర్‌కు లేఖ రాశారు. కొత్త అసెంబ్లీ సమావేశాల తొలిరోజు మాజీ ముఖ్యమంత్రినైన తనను సీఎం చంద్రబాబు తర్వాత కాకుండా మంత్రుల తర్వాత ఎమ్మెల్యేగా ప్రమాణం చేయించడం అసెంబ్లీ పద్ధతులకు విరుద్ధమని తెలిపారు. తద్వారా తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకూడదని ముందుగానే నిర్ణయించుకున్నట్లు ఉన్నారని అన్నారు. విపక్షంలో ఎవరికి ఎక్కువ సీట్లు ఉంటే వారికి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని చట్టంలో నిర్వచించారని.. ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే పది శాతం సీట్లు ఉండాలని చట్టంలో ఎక్కడా లేదని.. పార్లమెంటులో గానీ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ ఈ నిబంధన పాటించలేదని అన్నారు. "1984లో లోక్‌సభలో టీడీపీకి చెందిన పర్వతనేని ఉపేంద్రకు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో 1994లో 294 స్థానాలకు కాంగ్రెస్ 26 సీట్లలో గెలిచింది. నాడు కాంగ్రెస్ నేత పి.జనార్దన్‌రెడ్డికి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చారు" అని జగన్ పేర్కొన్నారు.

శత్రుత్వం ప్రదర్శిస్తున్నారు..: అధికార కూటమి, స్పీకర్ తనపై శత్రుత్వం ప్రదర్శిస్తున్నారని జగన్ ఆరోపించారు. అసెంబ్లీలో గొంతు విప్పే పరిస్థితులు కనిపించడం లేదని తెలిపారు. "ఎన్నికల్లో వైసీపీ 40% ఓట్లు సాధించింది. సభలో ప్రజల సమస్యలను ప్రస్తావించాల్సిన బాధ్యత నాపై ఉంది. నాపై పాలక కూటమి నేతలు, స్పీకర్ బహిరంగంగానే శత్రుత్వం ప్రదర్శించారు. ఈ పరిస్థితుల్లో ప్రతిపక్ష హోదా లేకుండా కేవలం 11 మంది సభ్యుల పార్టీగా చూస్తే సభా కార్యకలాపాల్లో పాల్గొనడం వల్ల ఉపయోగమేంటి? ఈ అంశా న్ని నా దృష్టికోణంలో అర్థం చేసుకుని త్వరగా స్పందించాలి" అని జగన్ స్పీకర్‌ను కోరారు.

**అసత్యాలు.. అర్ధసత్యాలే...**

స్పీకర్‌కు రాసిన లేఖలో అనేక అసత్యాలు, అర్ధసత్యాలు ఉండటం గమనార్హం. జగన్ తన లేఖలో పేర్కొన్నట్లుగా... పర్వతనేని ఉపేంద్ర 1984లో లోక్‌సభ సభ్యుడు కాదు. ఆ ఏడాది ఏప్రిల్లో ఆయన రాజ్యసభకు మొదటిసారి ఎన్నికయ్యారు. అలాగే 1994లో ఉమ్మడి ఏపీ అసెంబ్లీలో పి.జనార్దన్‌రెడ్డిని ప్రధాన ప్రతిపక్ష నేతగా స్పీకర్ గుర్తించలేదు. కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) నేతగా మాత్రమే గుర్తించారు. అప్పట్లో ఆయన చేత అసెంబ్లీలో అక్షర క్రమంలో అందరు ఎమ్మెల్యేలతో సమానంగానే ప్రమాణ స్వీకారం చేయించారు. ఇప్పుడు జగన్‌తో కూడా అలాగే చేయించవచ్చు. కానీ... ఆయనకు ప్రత్యేక గౌరవం ఇస్తూ ముఖ్యమంత్రి, మంత్రుల తర్వాత ప్రమాణ స్వీకారం చేయించారు. దీనిని కూడా జగన్ జీర్ణించుకోలేకపోవడంపై విశ్లేషకులు విస్తుపోతున్నారు. సభకు రాకుండా తప్పించుకోవడానికి ముందుగానే ఆయన సాకులు వెతుక్కుంటున్నారని అభిప్రాయపడుతున్నాయి.

**లోక్‌సభలో ఆ సంప్రదాయం లేదు..**

లోక్‌సభలో అధికార పక్షం కాకుండా.. అధిక సభ్యులు కలిగిన రాజకీయ పార్టీ నేతకు ప్రతిపక్ష హోదా ఇచ్చే సంప్రదాయం లేదు. ప్రతిపక్ష నాయకుడి హోదాపై చట్టం చేసిన 1977లోనే ఐదో లోక్‌సభకు అధికారికంగా ప్రతిపక్ష నేతను ప్రకటించలేదు. ఇందిరాగాంధీ హయాంలో 1970 డిసెంబరు 27 నుంచి 1977 జూన్ 30 దాకా ప్రతిపక్ష నేత పదవి ఎవరికీ దక్కలేదు. మళ్లీ ఆమె ప్రధాని అయ్యాక 1980-84 మధ్య కూడా ఎవరికీ విపక్ష నేత హోదా లేదు. 1984-89 నడుమ రాజీవ్‌గాంధీ హయాంలోనూ అధికారికంగా ప్రతిపక్ష నేత ఎవరూ లేరు. దీనికి కారణం.. సభలో ఉన్న మొత్తం స్థానాల్లో 10శాతం ఎవరికీ రాకపోవడమే. 2014, 19ల్లో మోదీ హయాంలో కాంగ్రెసకు వరుసగా 44, 52 సీట్లే వచ్చాయి. అధిక సంఖ్యాబలం ఉన్నప్పటికీ ఈ పదేళ్లూ దానికి విపక్ష హోదా లభించలేదు. కాగా, స్పీకర్‌కు జగన్ రాసిన లేఖను పరిశీలిస్తే ఆయన తీరు ప్రజాతీర్పును కించపరిచినట్లుగానే ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. 2019-24 మధ్యకాలంలో జగన్ తాను గేట్లు తెరిస్తే 23మంది సభ్యులున్న టీడీపీ నుంచి వైసీపీలోకి ఎందరొస్తారో చెప్పలేనని.. టీడీపీకి ప్రతిపక్ష హోదా కూడా ఉండదని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. అంటే ప్రతిపక్ష హోదా దక్కాలంటే కనీసం 18మంది సభ్యులు ఉండాలని తానే చెప్పారు. ఇప్పుడేమో 11మంది ఎమ్మెల్యేలే ఉన్నా తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని బెదిరింపులకు దిగుతున్నారు. చట్టసభలు విలువలు, సంప్రదాయాలపై ఆధారపడి నడుస్తాయన్న విషయాన్ని జగన్ గ్రహించడం లేదని రాజకీయ వర్గాలు విమర్శిస్తున్నాయి.

# కేసీఆర్ కనుసన్నల్లోనే ఎమ్మెల్యేల ఫిరాయింపు

కేసీఆర్ కనుసన్నల్లోనే ఆ పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపు జరుగుతున్నదని బీజేపీ నాయకుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఇవాళ పార్టీ ఆఫీసులో మీడియాతో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్? ఎమ్మెల్యేలను కేసీఆరే కాంగ్రెస్‌లోకి పంపిస్తున్నారని ఆరోపించారు. ఆరు నెలల్లో 11 సార్లు ఢిల్లీకి వెళ్లిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు.సీఎం ఢిల్లీలోనే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారని సెటైర్? వేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్నా పాలనపై సీఎం రేవంత్? పట్టు సాధించలేదన్నారు. ఆరు నెలల కాలంలో మూకుమ్మడి బదిలీల పేరుతో ఐఏఎస్, ఐపీఎస్‌లను ట్రాన్స్?ఫర్ చేశారన్నారు. బదిలీలతో అధికారులు శాఖలపై పట్టు సాధించలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని మండిపడ్డారు. హత్యలు, లైంగికదాడులు జరుగుతుంటే సమీక్షించే నాథుడే లేరని ఫైర్? అయ్యారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం కొత్త ప్రయోగం చేస్తుందని విమర్శించారు. ఎమర్జెన్సీ విధించి 50ఏళ్లు అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ బ్లాక్ డే నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ బిడ్డగా... కిషన్ రెడ్డిని సత్కరించాను

:తెలంగాణ బిడ్డ కిషన్ రెడ్డి కేంద్రమంత్రి పదవి చేపట్టినందుకు ఆయనను సత్కరించానని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన కిషన్ రెడ్డిని కలిశారు. అనంతరం కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు చెప్పారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. తెలంగాణ బిడ్డగా, కేంద్రమంత్రిగా రాష్ట్రానికి సహకరిస్తానని హామీ ఇచ్చారన్నారు.

**వేణుగోపాల్‌ను కలిసిన రేవంత్ రెడ్డి**

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రేవంత్ రెడ్డి వెంట ఎంపీలు మల్లు రవి, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ ఉన్నారు.

# మానకొండూరు ఎమ్మెల్యేకు హార్ట్‌స్ట్రోక్?

- మొదటి పేజి తరువాయి

మరోసారి నలతగా అనిపించడంతో చికిత్స కోసం ఉదయం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. ఆయనకు డాక్టర్లు ఆంజియోగ్రామ్ వేశారు. రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఆయన పరిస్థితి నిలకడగా ఉంది.

# పోచారం లాంటి వారు పార్టీ మారితే వచ్చే నష్టమేమీ లేదు... వాటిని పట్టించుకోవద్దు

- మొదటి పేజి తరువాయి

మంగళవారం ఆయన ఫామ్ హౌస్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వై ఎస్ హయాంలో ఇలాంటివి ఎన్ని జరిగినా భయపడలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైం దన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్‌కు మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో తరుచూ సమావేశమవుతానన్నారు. భేటీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, ఇతర సీనియర్ నేతలు భేటీ అయ్యారు. వారితో కలిసి కేసీఆర్ లంచ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఎవరూ తొందరపడొద్దని సూచించారు.

# ఆగని వలసలు..

- మొదటి పేజి తరువాయి

దీంతో వీళ్లు కాంగ్రెస్ లోకి వెళ్తారా..? అనే చర్చ మొదలైంది. అదే జరిగితే 39 సీట్లు గెలిచిన బీఆర్ఎస్.. లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ సీటను కోల్పోయి 38కి చేరింది. ఐదుగురు కాంగ్రెస్ లో చేరడంతో 33కి చేరింది. ఇవాళ గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ లో చేరితే 32కు పడిపోతుంది. దుమ్మా కొట్టిన ఆ నలుగురు పార్టీ మారితే 28కి పరిమితమవుతుంది. ఇదిలా ఉండగా.. ఇవాళ మీటింగ్ కు హాజరైన వాళ్లంతా పార్టీలో ఉంటారా..? లేదా..? అన్నదీ సవాలేనని పార్టీ సీనియర్ నేత ఒకరు చెప్పారు.

# ఆసక్తికరంగా లోక్ సభ స్పీకర్ ఎన్నిక... ఎన్డీయేకి మద్దతు పలికిన వైసీపీ!

- మొదటి పేజి తరువాయి

కూడా కలుపుకుని పోవాలని నిర్ణయించింది.

ఈ క్రమంలో, ఏపీ రాజకీయ పక్షం వైసీపీ కూడా ఎన్డీయేకి మద్దతు పలికింది. వైసీపీకి లోక్ సభలో నలుగురు ఎంపీలు ఉన్నారు. స్పీకర్ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఎన్డీయే... చిన్న పార్టీలు, తక్కువ మంది ఎంపీలు ఉండే పార్టీలు అని చూడకుండా, వీలైనంతగా ఎక్కువ పార్టీల నుంచి మద్దతు తీసుకోవాలని ప్రయత్నిస్తోంది.

వైసీపీ మద్దతుతో ఎన్డీయే బలం 297కి పెరిగినట్టయింది. ఏపీ అధికార పక్షం టీడీపీ ఇప్పటికే ఎన్డీయేలో ఉండగా, వైసీపీ మద్దతు ఇస్తుందా? లేదా? అనే సందేహాలు నెలకొన్నాయి. అయితే, ఎన్డీయేకి బయటి నుంచి మద్దతు ఇవ్వాలని వైసీపీ నిర్ణయించుకుంది.

# అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని జయప్రదం చేయాలి.

● కోరుతూ గోడపత్రికల ఆవిష్కరణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 25,**జూన్– 30 నా మహబూబాబాద్ పట్టణంలో జరగబోయే అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏ ఐ కే ఎం ఎస్ ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ వద్ద ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బానోత్ ఊక్లా నాయక్, రాష్ట్ర నాయకుడు ఉప్పరబోయినా రాంముర్తి లు మాట్లాడుతూ....

అందరికీ అన్నం పెట్టే రైతుకు నాటి నుండి పాలకులు సున్నం పెడుతున్నారని దేశానికి రైతే వెన్నుముక అని పలుకుతూ ఆ వెన్ను ముకను విరగగొడుతూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభం లోకి నేడుతున్నారని అనేక ఆర్థిక ఇబ్బందులతో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని దేశంలో రైతు అనే వానికి భరోసా లేకుండా పోయిందని బ్యాంకు రుణాలు అప్పుల బాధతో రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని వ్యవసాయ సంక్షోభం వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న కూలి ప్రజానీకం పై కూడా పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు బంధు తదితర రైతు సంక్షేమ పథకాలు పాలకులు హామీల కే పరిమితం చేశారని, రైతు బంధుతో రైతు బాగు పడింది లేదని తక్షణమే ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు భరోసా పేరుతో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా అందించాలని కేంద్రంలో ఎన్డీఏ కూటమితో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం గతంలో చేసిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని దేశంలో వ్యవసాయానికి పెద్ద పీట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ తరుణంలో జరిగిన గత ఉద్యమాలను సమీక్షించు కొని నూతన భవిష్యత్ కార్యాచరణ కై మహబూబాద్ పట్టణంలో జూన్ 3న జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని జయప్రదం చేయాలని ఈ కౌన్సిల్ కు అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతును తెలియజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ నాయకులు మేకల రమణ, లక్ష్మీ పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి జె గణేష్, నాయకులు ప్రియంక పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాల చిన్నారిపై లైంగిక అత్యాచారం చేసిన మూరున్ని కఠినంగా శిక్షించాలి.

● ఐద్వా మహిళా సంఘం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 25,**

బేళ్లు కూడా రాకుండా కేసులు పెట్టాలని సారపాక సెంటర్లో ఐద్వా మహిళా సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం. దిశ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు మాహ లక్ష్మి మాట్లాడుతూ బూర్గంపాడు మండలం గాంధీ నగరంలో చిన్నారిపై అత్యాచారం చేసిన జార?ండ్ కు చెందిన కుందల్ కు జీవితాంతం బయటికి రాకుండా అధికారులు ఆ రకమైన కేసులు పెట్టాలని అన్నారు. చిన్నారి పై జరిగిన సంఘటన తీవ్రంగా ఖండిస్తున్నామని దారుణమైన బాధాకరమైన విషయం పోలీసు వారు ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠినమైన శిక్షలు విధించాలని కూడా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఐద్వా రాష్ట్ర నాయకురాలు లీలావతి బూర్గంపాడు మండల కార్యదర్శి పాపినేని సరోజన వ్యకస మండల అధ్యక్షులు ఎస్.కె అబీదా జ్యోతి రాధా, కౌవులూరి నాగమణి మరియమ్మ దిశ ఎం అన్నపూర్ణ, యు అనిత సుజాత, ఏ శారద వ్యకస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరమ్ అఫ్ ఇండియా యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఎన్నిక...



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 25:**యాదాద్రి భువనగిరి జిల్లా సి ఆర్ పి ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు గాడి పెల్లి పరమేశ్వర్ అధ్యక్షతన మంగళవారం రోజున సమావేశమై యాదాద్రి భువనగిరి జిల్లా నూతన సి ఆర్ పి ఎఫ్ ఐ ( కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ) కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.ఉపాధ్యక్షులుగా మూడవత్ అశోక్ నాయక్, పెంటపాడు బాలరాజు,గుండు మహేందర్, ప్రధాన కార్యదర్శిగా పులిపలుపుల మహేష్, జాయింట్ సెక్రటరీ మూర్తిగల్ల శివకృష్ణ,మొరిగాడి సిద్దులు , కోశాధికారిగా మొగిలిపాక బాలకిషన్ ,జిల్లా లీగల్ అడ్వైజర్ పెంట రమేష్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గాడి పెల్లి పరమేశ్వర మాట్లాడుతూ జిల్లాలోని కన్స్యూమర్ల హక్కులను కాపాడ్డానికి నిజాయితీగా పనిచేస్తామని అవినీతికి పాల్పడే వారిని కన్స్యూమర్ చట్టం ద్వారా పనిచేస్తామని అన్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని రేణుక ఎల్లమ్మ తల్లి వద్ద 101 కొబ్బరికాయ కొట్టిన అందే అఖిల్



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 25:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంత్రి పదవి దక్కాలని కోరుతూ భువనగిరి మండలంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద బీర్ల ఐలయ్య వీర అభిమాని ఆలేరు మండల ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఆలేరు మండల సోషల్ మీడియా కన్వీనర్ అందే అఖిల్ నూట ఒక కొబ్బరికాయ కొట్టి అమ్మవారిని వేడుకున్నారు.నియోజకవర్గంలో పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తూ ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు తీసుకు వెళు తున్నటువంటి బిసి బిడ్డ బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి ఇవ్వాలని కోరుకున్నారు.

## కలెక్టర్ నీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ.

పలు సమస్యలు గురించి కలెక్టర్ కి వివరించి మేమరడం అందించిన: ఏడవల్లి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 25,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జిల్లా కలెక్టర్ జితేష్ నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, ఈ కార్యక్రమములో కలెక్టర్ కి పలు సమస్యలు వివరించారు ముఖ్యముగా పాల్వంచ మున్సిపాలిటీలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాలి,గతంలో రిజిస్ట్రేషన్ అయ్యి ఇల్లు కట్టుకున్న ఇప్పుడు రిజిస్ట్రేషన్ లేకుండా ఆపిన సర్వే నంబర్ 444,817,999,727 గల వీటిని పరిశీలించి యదావిధిగా పూర్వంగా ఏవిధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయో అదేవిధంగా చేయాలని, మున్సిపాలిటీలో ఇల్లు కట్టుకునటకు పర్మిషన్ ఇవ్వాలని,పాల్వంచలో పబ్లిక్ పార్క్ కట్టాలని, మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పారదర్శకంగా మెరిట్ ప్రకారం ఇవ్వాలని దళారులకు అవకాశం ఇవ్వకుండా చూడాలని మేమరడం ఇచ్చారు. ఈ కార్యక్రమములో:పాల్వంచ పట్టణ మున్నూరుక్షాపు అధ్యక్షులు చిన్నంశెట్టి రంగారావు, ఏ బ్లాక్ అధ్యక్షులు చావా వీరయ్య చౌదరి,పాల్వంచ పట్టణ,మండల ఓబీసీ అధ్యక్షులు బి.ఎన్ చారి,కట్ట సోమయ్య,సీనియర్ నాయకులు ఆరుద్ర సత్యనారాయణ, ఐ ఎస్ టి యు సి జిల్లా అధ్యక్షులు జెలీల్, సీనియర్ నాయకులు ముత్యాల హనుమంతరావు, ఇమ్యాన్యల్,రామ్ నాయక్,యూత్ నాయకులు యమ్మన భను తేజ,తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3 మరలా ఇంప్లిమెంట్ చేయాలి కలెక్టర్కు వినతి పత్రం

భారతీయ గోర్ బంజారా జిల్లా అధ్యక్షులు బానోతు దుర్గాప్రసాద్



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాధావత్ హాథిరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ గోర్ బంజారా పోరాట సమితి, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారిని కలిసి %+.ా%. 3 మరియు %+.ా%. 33 ప్రకారం గిరిజనులకు 100% రిజర్వేషన్ ఇవ్వాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది అలాగే గిరిజనుల హక్కులను కాపాడడానికి వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి లో నందు రిజర్వేషన్ 100% రిజర్వేషన్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వము భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ ప్రకారం జీవో నెంబర్ 3 నీ తీసుకురావడం జరిగింది అప్పటినుంచి గిరిజనులు జీవో నెంబర్ 3 ద్వారా వివిధ విద్య ఉపాధి ఉద్యోగాలలో 10% రిజర్వేషన్ పొందుతూ గిరిజనులు అభివృద్ధి చెందడానికి ఎంతో గాను ఉపయోగపడింది. ఈ క్రమంలో గత 3 సంవత్సరాల క్రితం %దీ=ా% ప్రభుత్వం %+.ా.చీశీ%. 3 నీ కుట్రపూరితంగా రద్దుచేసి గిరిజనులకు తీరని అన్యాయం చేసింది ఇప్పుడిప్పుడే అభివృద్ధిలో ముందుకు వస్తున్న గిరిజనులు %+.ా%. 3 రద్దుతో తిరిగి వెనుకబాటుతనానికి గురి అవుతున్నారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం వచ్చినందున గిరిజనుల తరపున గిరిజనుల పక్షాన కలెక్టర్ గారిని కలిసి తగిన న్యాయం చేయాలని %+.ా%.3నీ తిరిగి మరల ఇంప్లిమెంట్ చేయాలనీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇంచార్జ్ నాగరాజు చౌహాన్ మరియు పాల్వంచ మండల అధ్యక్షుడు విజయ్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు

## నిజాయితీ గల అధికారి ప్రతాప్ లింగం

● న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్



**సి కే న్యూస్ షాద్ నగర్ :జూన్ 25:**ఒక మంచి నిజాయితీ గల అధికారి %జ×% కె. ప్రతాప్ లింగం అని షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అన్నారు. సిఐ ప్రతాప్ లింగంకు పోలీస్ శాఖా తరుపున ఉత్తమ సేవా పతకం పొందిన సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ ప్రతాప్ లింగం ను మాస్టర్ అహ్మద్ ఖాన్ సన్మానించారు. మరిన్ని ఉత్తమ సేవా పథకాలు పొందాలని శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం సేవలు అందించాలని ఆకాంక్షించారు..

## సమస్యను పరిష్కరించండి మహాప్రభో

ఎంపీడీవో కి వినతి పత్రం ఇచ్చిన బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహారావు



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం లో బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు పాపకొల్లు గ్రామపంచాయతీ భీమ్లా తండా గ్రామంలో గల సిసి రోడ్డుపై చిన్నపాటి వర్షానికి వర్షపు నీరు నిలిచి ప్రజలు మరీ ముఖ్యంగా చిన్నపిల్లలు మహిళలు నడిచే పరిస్థితి లేదు గనుక ఆ సమస్యను పరిష్కరించండి మహాప్రభ అంటూ జూలూరుపాడు మండల ఎంపీడీవో గారికి మెమొరండం ఇవ్వటం జరిగినది అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పలు రకాల డెంగులు జ్వరాలు అత్యధికంగా సోకే అవకాశం ఉందని వారన్నారు కావున భీమ్లా తండాలో డెంగు జ్వరం కు ప్రజలు గురికాకుండా మురికి నీరు పోయే విధంగా చర్యలు తీసుకోగలరని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జి నిఖిల్. నరేష్. తదితరులు పాల్గొన్నారు

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం

● ప్రారంభించిన జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గంలో జూలూరుపాడు మండలం లో మహిళలు స్వయం ఉపాధి పొందాలనీ జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. సోమవారం జూలూరుపాడు మండల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలన్నారు. జెపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు తన సొంత ఖర్చుతో మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి, ట్రైనర్కు వేతనాన్నిస్తూ శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. చిన్న వయసులోనే ఫౌండేషన్ స్థాపించి వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నలను పొందుతున్న ఇడుపుల రాజును అభినందించారు ఈ కార్యక్రమంలో జెపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు, ఇడుపుల అనూష ,వేల్పుల ఝాన్సీ, కృష్ణవేణి , కానిస్టేబుల్ కృష్ణ, గాంధీ, శిరంశెట్టి వినోద్ కుమార్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన మండల కమిటీ ఎన్నిక

● సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ భరత్ కిషన్ నాయక్



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్:**ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం ఏన్కూరు మండలం లో సేవాలాల్ సేన మండల కమిటీ ఎన్నికలు మంగళవారం సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ బానోత్ శ్రీకాంత్ అధ్యక్షతన స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు జరిగింది. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ భారత్ కిషన్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జి ఓ నెంబర్ 33, జీవో నెంబర్ 3 పరిరక్షణ కోసం జరిగే పోరాటంలో భాగంగా ది 9-9-2024 చలో హైదరాబాద్ రాష్ట్ర సదస్సుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జులై మొదటి వారంలో ఖమ్మం జిల్లా లో జరిగే సదస్సుకు జిల్లాలోని అన్ని మండలాల కు సంబంధించిన విద్యార్థి, కార్మిక కర్షక, మహిళా, సంఘాలు నూతన కమిటీలను ప్రకటించుకోవాలన్నారు. అందులో భాగంగా ఏన్కూర్ మండల నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కోర్ర బాలాజీ, యువజన అధ్యక్షులుగా ధరావత్ రాజేందర్ నాయక్, రైతు సంఘం అధ్యక్షులుగా ధరావత్ శ్రీను నాయక్, సేవాలాల్ సేన సోషల్ మీడియా అధ్యక్షులుగా బాణోత్ గోపీకృష్ణ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన విద్యార్థి సంఘం కన్వీనర్ చందు నాయక్, వైరా డివిజన్ కన్వీనర్ బానోతు బిచ్చు నాయక్, జిల్లా కో కన్వీనర్ లు నెహ్రూ నాయక్, ధరావత్ రామ్మూర్తి నాయక్, గూగుల్ రాజ్ కుమార్ నాయక్, ముఖ్య భద్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బి. రాహుల్.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 25,** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ప్రాజెక్టు అధికారిగా బి. రాహుల్ బాధ్యతలు స్వీకరించారు.

మంగళ వారం నాడు సాయంత్రం పి ఓ చాంబర్లో ఐటీడీఏ పీవో గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ 2020 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన నేను 10వ తరగతి వరకు దయానంద విద్యా మందిర్ నారాయణపేట జిల్లాలో చదివానని, ఇంటర్మీడియట్ హైదరాబాదులో ని మాదాపూర్ చైతన్య కాలేజీలో పూర్తి చేశానని,బీటెక్ వరంగల్ లోని నీట్ ఈ ఈ ఈ విభాగంలో ఇంజనీరింగ్ పూర్తి చేశానని, అన్నారు. అనంతరం హైదరాబాదులో క్యాంపస్ ప్లేస్మెంట్లో ఓ ప్రైవేట్ కంపెనీలో నాలుగేళ్లు ఉద్యోగం చేశానని, ఎన్ పి డి సి ఎల్ లో ఏఈ గా అవకాశం రావడంతో 2016 లో చేరానని, తన మిత్రుడు సూచనతో ఎన్పీడీసీ ఎల్ లో ఏఈ ఉద్యోగానికి రెండేళ్లు సెలవు పెట్టి ఢిల్లీలో 2018 ఆగస్టు నుంచి 13 నెలలపాటు సివిల్స్ కు కోచింగ్ తీసుకున్నానని ,2019లో పరీక్ష రాసి తొలిసారి సివిల్స్ కి ఎంపిక అయ్యానని, సివిల్స్ లో 272వ ర్యాంకు వచ్చిందని, నారాయణపేట జిల్లా నుంచి సివిల్ సర్వీసెస్ కు ఎంపికైన తొలి వ్యక్తిగా గుర్తింపు పొందానని ఆయన అన్నారు.

కొంతకాలం ఖమ్మం జిల్లాలో శిక్షణ కలెక్టర్గా పని చేశానని, 11 సెప్టెంబర్ 2022 నాడు మంచిర్యాల జిల్లాకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్గా నియమించబడి విధులు నిర్వహిస్తూ, ఐటీడీఏ పీవో గా బుధవారం బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. నా యొక్క తల్లి శశికళ, తండ్రి నరసింహులు వృత్తిరీత్యా ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొందారని, నా యొక్క సోదరి అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారని అన్నారు.

ఐటీడీఏ పీవో గా బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన రాహుల్ను సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు యూనిట్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. గతంలో శిక్షణ కలెక్టర్గా ఖమ్మంలో పని చేసినప్పుడు ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గ్రామాలపై కొంత అవగాహన ఉందని, ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గ్రామాలలోని ఆదివాసి గిరిజనులకు నా యొక్క సేవలను తప్పనిసరిగా అందిస్తానని, ఏజెన్సీ ఏరియాలలో గిరిజనుల కోసం సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అందరి సహకారంతో నా యొక్క విధులను సమర్థవంతంగా నిర్వహించి, గిరిజనుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, గిరిజన అభివృద్ధి కోసం పని చేస్తున్న మనం బాధ్యతగా విధులు నిర్వహించి గిరిజనులకు సేవ చేయడంలో అందరం ముందుండాలని ముఖ్యంగా విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, ఐటిడిఏ కార్యాలయం లో పనిచేసే ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించి గిరిజనులకు మరింత సేవలు అందించాలని అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ అధికారులు సిబ్బంది విధులు పట్ల మాత్రం చాలా బాధ్యతగా నిర్వహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పీవోగా విధులలో జాయిన్ అయినా ఆయనకు యూనిట్ అధికారులు సిబ్బంది చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏవో భీమ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఎస్.ఓ సురేష్ బాబు, ఆర్ సి ఓ గురుకులం వెంకటేశ్వర్ రాజు, ఏసీఎంవో రమణయ్య, ఏడి భాస్కర్, ఎఫ్ డి సి అశోక్ ,జేడిఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ ,డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏపీఓ పవర్ మునీర్ పాషా, ఏటిడిఓ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## పనివేళలను పాత పద్దతిలో కొనసాగించాలి..-ఏ ఐ టీ యూ సీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 25,** ఈ మధ్య సింగరేణి కలరీస్ యాజమాన్యం సంస్థలో పనివేళలను మారుస్తూ సర్క్యులర్ జారీ చేసింది. దానిమీద గుర్తింపు సంఘం మరియు ప్రాతినిధ్య సంఘాల అభిప్రాయ సేకరణకు బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జియం పర్సొనల్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జి యం లు ఏఐటీయూసీ మరియు ఐయన్ టియుసి నాయకులు పాల్గొన్నారు. జియం పెర్సొనల్ తెలిపిన పనివేళల మీద సమీక్షించారు. ఈ పని వేలల మార్పు వల్ల ప్రధాన కార్యాలయా సిబ్బంది మరియు అధికారులు ఇబ్బంది పడుతున్నారని, ఒంటి గంట కాగానే మరియు సాయంత్రం 5 గంటలు కాగానే సిబ్బంది మరియు అధికారులు తమ టేబుల్స్ ని వదలి వెళ్తున్నారని, ఆరోజు జరగాల్సిన పని కుంటుపడుతూ మరుసటిరోజు కు వాయిదా పడుతుందని, జూనియర్ అధికారులు కూడా వెళ్లిపోవడం వల్ల అధికారులు దూర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులకు సరైన సమాధానం చెప్పలేక పోతున్నారని, సమన్వయంతో సాఫీగా నడుస్తున్న పద్ధతిని ఎందుకు కోరి ఇబ్బందులకు గురి చేస్తున్నారని సమావేశానికి హాజరయిన అధికారులను ప్రశ్నించారు. ఎక్కడో తప్పుజరిగితే అక్కడ సరి చేయకుండా సాఫీగా నడుస్తున్న వ్యవస్థను పాడుచేయవద్దన్నారు. గనుల్లో డిపార్ట్మెంట్ లలో ఫ్రీ మస్టర్లు పడి కంపనికి నష్టం కలిగించే వారిపట్ల చర్యలు తూసుకోవాల్సింది పోయి సంక్రమంగా పనివేళల తర్వాత కూడా ఏమి ఆశించకుండా కంపెనీ పట్ల శ్రద్ధతో పనిచేస్తున్న ప్రధాన కార్యాలయ మరియు హాస్పిటల్ సిబ్బందిని పనివేళల పేరుతొ ఇబ్బందికి గురిచేయవద్దని, సాఫీగా సాగే కార్యాలయ పనుల కు విఘాతం కలగకుండా చూడాలని ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రెటరీ వంగ వెంకట్ మరియు కార్పొరేట్ కార్యదర్శి యస్వీ రమణమూర్తి ఈ సమావేశంలో యాజమాన్యాన్ని కోరారు.

## ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి మంద కృష్ణ మాదిగ జాతి పితకు పాదాభివందనం చేసింది..



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 25,** మాదిగ ముద్దుబిడ్డ, ఫైటర్, తన వాగ్ధాటితో రాజకీయ ప్రత్యర్థుల గుండెల్లో సింహస్వప్నంలా నిలిచిన నాయకురాలు అనిత అక్క. జాతి బిడ్డ, రాష్ట్ర హోం మంత్రి., జాతి పితకు పాదాభివందనం చేసింది, వంగలపూడి అనిత అక్కకు హ్యాట్సఫ్, ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే తత్వం, ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ హోం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వంగలపుడి అనిత గారిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ గారు విజయవాడలో అభినందించారు. శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హోం శాఖ మంత్రి వంగలపుడి అనిత గారు మాదిగ జాతిపిత మంద కృష్ణ మాదిగ పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. అనిత అక్క గొప్ప వ్యక్తిత్వానికి ఈ సంఘటన నిదర్శనం. గొప్ప రాజకీయ పరిణితికో నిదర్శనం. మాదిగ రాజకీయ నాయకులు అనిత అక్క నుండి స్పూర్తి పొందాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయాలలో పదవులు రాగానే మాదిగ ప్రజాప్రతినిధులు వారి అధినేతలను సంతృప్తి పరచడానికి తమ జాతి మాతృ సంస్థ ఎమ్మార్పీఎస్ మీద విమర్శలు చేయడం, ఉద్యమ అధినేత మందకృష్ణ మాదిగ గారిపై మాట్లాడం ఇంతవరకు జరుగుతూ వచ్చాయి. ఇలాంటి కార్యక్రమాలు మానుకొని జాతి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మాదిగ రాజకీయ వేత్తలు ఎమ్మార్పీఎస్ తో ముందుకు సాగాలని కోరుతున్నాం, మంద కృష్ణ మాదిగ విశాల సామాజిక మానవీయ దృక్పథం ఉన్న నాయకుడు. తన జాతి బిడ్డలు ఎక్కడ ఉన్న అత్యున్నత స్థాయిలో ఉండాలని కోరుకునే నాయకుడు. అందుకు తన శక్తి మేరకే కావల్సినంత సహాయ సహకారాలు అందించే నాయకుడు, తనపై విమర్శలు చేసిన,దూషించిన, నిందలు మోపిన, చివరికి అవమానించిన కూడా నా జాతి బిడ్డలే కదా అని ఏనాడు ఏ మాదిగ నాయకుడిని తిరిగి ఒక మాట కూడా అనలేదు, ఇన్ని చేసి మళ్ళీ తన వద్దకు వస్తే చిరునవ్వుతో పలకరించి అక్కున చేర్చుకునే గొప్ప మనసున్న నాయకుడు మంద కృష్ణ మాదిగ, ఇది ఈ నాటి మాదిగ తరం అర్థం చేసుకోవాలి. ఈ తరం మాదిగ రాజకీయ నాయకులైనా పాత వారి వలే కాకుండా జాతి గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని వుద్యమన్ని గౌరవిస్తూ నూతన విధానాలతో ముందుకు సాగుతారని ఆశిస్తున్నాం. ఈ క్రమంలో హోం శాఖ మంత్రి అనిత అక్క ప్రవర్తించిన తీరు, ఇచ్చిన గౌరవం, చూపెట్టిన ఆత్మీయత, స్పూర్తి దాయకం.

## ఆటో బోల్తా పది 16 మంది వ్యవసాయ కూలీలకు గాయాలు.

- క్షతగ్రాతులను కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు.
- పరామర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- మెరుగైన వైద్యసేవలు అందించాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 25,** కొత్తగూడెం : లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామ సమీపంలో మంగళవారం వ్యవసాయ కూలీలతో వెళుతున్న ఆటో బోల్తాపడి 16 మంది కూలీలకు గాయాలయ్యాయి, వీరిలో బొర్రా వీరబాబు, కోరం పార్వతి, చింత సుజాత, మూలకం ఉమ అనే నలుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. లక్ష్మీదేవిపల్లి మండలం చింతపెంటిగూడెం గిరిజన గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మైలారం గ్రామపరిధిలోని పొలాల్లో కూలిపనులు ముగించుకొని తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని క్షత గ్రాత్రులను పరామర్శించారు, ఘటనపై దిగ్భ్రాంతి వ్యవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరమని, ప్రాణాపాయం సంభవించ కపోవడం ఒకింత మంచి పరిణామమని అన్నారు. ప్రభుత్వ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మెరుగైన చికిత్స అవసరమున్న క్షత గ్రాత్రులను ఇతర ఆస్పత్రికి రెఫర్ చేయాలను సూచించారు, ప్రభుత్వం నుంచి బాధితులకు పరిహారం అందించాలని కోరారు. క్షత గ్రాత్రులను పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, పూనెం శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు భూక్య దస్రు, దీటి లక్ష్మీపతి, కోడి లింగయ్య తదితరులు వున్నారు.

## లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని సి. యం.రేవంత్ రెడ్డి ఇంటి ముందు 28న నిరసన ధర్నా.



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 25,** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో లంబాడిలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న సీఎం రేవంత్ రెడ్డి గారి ఇంటికి ముందు నిరసన ధర్నా కు లంబాడిహక్కుల పోరాట సమితి మరియు గిరిజన విద్యార్థి సంఘం , గిరిజన విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయని లంబాడీ హక్కుల పోరాట సమితి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవత్ అశోక్ నాయక్ అన్నారు. మంగళవారం రోజున ఎల్. హెచ్. పి. ఎస్. మరియు జి వి ఎస్ ఆలేరు మండల నాయకులు, మండల అధ్యక్షులు శ్రీరామ్ నాయక్, అరుణ్ నాయక్, వెంకట్ నాయక్, రాంచరణ్ నాయక్ తదితరులు నిరసన ధర్నా పోస్టరను ఆవిష్కరించారు. జిఓ 33 ప్రకారం గిరిజనులకు ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్ కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం వాటిని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలనీ, లంబాడిల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 ను

## రంగారెడ్డి జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యుల సమావేశం

- రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగ గౌడ్ ఆధ్వర్యంలో
- పాల్గొన్న జిల్లా కార్యవర్గం మరియు మండల కార్యవర్గ సభ్యులు

**సి కే న్యూస్ షాద్ నగర్ :జూన్ 25:** రంగారెడ్డి జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం యొక్క కార్యవర్గ సభ్యుల సమావేశం ఈ రోజు మహేశ్వరం గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి రామలింగేశ్వర స్వామి ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మరియు పాటించవలసిన విధి విధానాల గురించిచర్చించడం జరిగింది. మీ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, కోశాధికారి మల్లేష్, శేఖర్ గౌడ్, మహేష్, రవితేజ,రాజు, విజయ్,భాస్కర్ గౌడ్, బాలు,పరమేశ్వర్,శివ,బాలాజీ,మరియు ఆయా మండలాల అధ్యక్షులు వారి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## నూతన పాల సంఘం చైర్మన్ గా ఎద్దు నరసింహులు ఎన్నిక.



**సి.కే న్యూ (సంపత్) జూన్ 25** :మండలంలోని దత్తాయ పల్లి గ్రామ పాల సంఘం చైర్మన్ గా ఎద్దు నరసింహులు ఎన్నికయ్యారు. అలాగే నూతన డైరెక్టర్లుగా గిద్దె సుధాకర్, గుంటి అంజనేయులు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఎద్దు నరసింహులు మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, సంఘం సభ్యులకు సహాయ సహకారాలు అందజేసి రాబోవు రోజుల్లో పథంలో నడిపిస్తానని అన్నారు. అలాగే నా చైర్మన్ ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు.ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారులంతా కలిసి నూతన చైర్మన్ మరియు డైరెక్టర్లకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో దత్తాయపల్లి ఎంపీటీసీ గిద్దె కరుణాకరు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడి అభివృద్ధి......

**రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ.**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్.**

**త్రాగునీరు, టాయిలెట్, విద్యుత్ మొదలగు మౌళిక వసతుల కల్పన.**

**జూలై మొదటి వారం నాటికి అంగన్వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య బోధనపై శిక్షణ పూర్తి.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 25,** పిల్లల పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు.పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి. పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు.

మంగళవారం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడీ కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, పిల్లలలో పోషక లోపం నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ, అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని అన్నారు. గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాల తో కోర్సు సిద్ధం చేశామని, అంగన్ వాడీ సెంటర్ల లో పిల్లలకు నేర్పించాల్సిన అంశాలను వివరిస్తూ అంగన్ వాడీ టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. ప్రతి అంగన్ వాడీ సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని, అదే విధంగా జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించు కుంటూ ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడీ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జూలై నెలలో అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు.

చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్ వాడీ టీచర్ల ద్వారా గుర్తించాలని అన్నారు. ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడీ టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గమనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికా హారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాల లో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లలలో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించె అవకాశం ఉంటుందని అన్నారు. శారీరక, మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలకు దోహదపడే విధంగా పౌష్టికాహారం అందజేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పోషక లోపం ఉన్న పిల్లలకు అదనంగా బాలామృతం అందిస్తున్నామని, దీనివల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, పిల్లలు సాధారణ స్థితికి చేరుకున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సంక్షేమ అధికారి విజేత , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నూతన పాల సంఘం డైరెక్టర్ కి ఘనంగా సన్మానం.



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 25:** మండలంలోని దత్తాయ పల్లి గ్రామ పాల సంఘం నూతన డైరెక్టర్ గా గుంటి ఆంజనేయులు ఎన్నికైయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, సంఘం సభ్యులకు సహాయ సహకారాలు అందజేసి రాబోవు కాలంలో ప్రగతి పథంలో నడిపించటానికి కృషి చేస్తాను అన్ని అన్నారు. అలాగే తన ఎన్నికకు సంఘము సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారులంతా కలిసి ఆయనను ఘనంగా సన్మనించారు.

## కోతి లక్ష్మమ్మ కు ఘన నివాళులు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జూన్ 25:** చౌటుప్పల్ మున్సిపాలిటీ తాళ్ల సింగారం గ్రామానికి చెందిన రైతు సంఘం మండల నాయకులు కోతి సంతోష్ రెడ్డి, కోతి శ్రీనివాస్ రెడ్డి, మాతృమూర్తి క్రీస్తు శేషులు కోతి లక్ష్మమ్మ దశదినకర్మ మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తన తల్లి చిత్రపటానికి రైతు సంఘం నాయకులు సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమ తల్లి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ నాయకులు చెవగోని వెంకటేష్ గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొని లక్ష్మమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

## సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 25,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , జిల్లా మహిళా శిశు దివ్యాంగ వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారి ఆదేశానుసారం సిడిపిఓ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ టేకులపల్లి వారి ఆధ్వర్యంలో సికెల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన టేకులపల్లి మండల ఎంపీడీవో జి.రవీందర్ మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి ఈ వ్యాధి పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకున్నప్పుడే ఇది సాధ్యపడుతుందని అన్నారు జూలై మూడో తారీకు వరకు జరిగే అవగాహన సదస్సులతో పాటు వ్యాధి నిర్ధారణకు జరిగే స్క్రీనింగ్ పరీక్షలను ఉపయోగించుకోవాలని మండల ప్రజలను కోరారు సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాలలో ఈ వ్యాధిని గుర్తించడానికి వైద్య సిబ్బంది స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని గ్రామాలలో నిర్దేశిత వయసు ఉన్న ప్రతి ఒక్కరూ వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవడానికి సహకరించాలని అంగన్వాడీ టీచర్లను కోరారు జన్యుపరంగా సంభవించే ఈ రక్త సంబంధిత వ్యాధిని సమాజం నుండి నిర్మూలించడానికి ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉండి శరీరంలోని అన్ని భాగాలకు పోషకాహారం ఆక్సిజన్ నిరంతరాయంగా కొనసాగుతుందని కానీ సికిల్ సెల్ వ్యాధి ఉన్నవారి లో రక్తకణాలు కొడవలి ఆకారంలో ఉండి రక్తనాళాల గుండా రక్తం సాఫీగా ప్రవహించడానికి అవరోధం కలిగి ఉంటుందని ఇలాంటి వారిలో రక్తహీనత ఏర్పడి తరచూ రక్తం ఎక్కించాల్సి ఉంటుందని ఆరోగ్యవంతులలో రక్త కణం జీవితకాలం 120 రోజులు అయితే ఈ వ్యాధి ఉన్నవారిలో 20 నుండి 25 రోజులేనని కాబట్టి తీవ్రమైన రక్తహీనత, కామెర్లు, తీవ్రమైన ఇన్ఫెక్షన్లు కీళ్లు నడుము చాతి నొప్పి, కాళ్లు చేతుల వాపు, దృష్టి సమస్యలు, ఎదుగుదల సరిగా ఉండకపోవడం, గర్భధారణ సమస్యలు,గుండెపోటు వంటివి ఉంటాయని అన్నారు పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ గారు మాట్లాడుతూ ఈ వ్యాధికి సరైన మందులు లేవు కాబట్టి గర్భధారణకు ముందే భార్యాభర్తలు సికెల్ సెల్ నిర్ధారణ పరీక్షలు విధిగా చేయించుకొని ఈ వ్యాధిని తర్వాతి తరాలకు అందించకుండా ఉండడం ద్వారా సికిల్ సెల్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించుకోవచ్చు అని అన్నారు టేకులపల్లి సిడిపిఓ మంగతార మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాధి నిర్మూలనకు కంకణం కట్టుకున్నాయని ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో సికిల్ సెల్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని కాబట్టి ప్రభుత్వం ఈ అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహిస్తుందని ఈ వ్యాధి నిర్మూలనకు ఐసిడిఎస్ సిబ్బంది పూర్తిగా సహకరిస్తుందని సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జె ఎల్ గణేష్ గాంధీ ఆరోగ్య విస్తరణ అధికారి దేవా సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ గుజ్జ విజయ ఐసిడిఎస్ సూపర్వైజర్లు అనురాధ సక్కుబాయి లక్ష్మి నిర్మల యశోద అంగన్వాడి టీచర్లు మరియు వైద్య సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## గార్ల రైల్వే స్టేషన్ లో డిఆర్ఎమ్ కు ట్రైన్స్ నిలుపుదల చేయాలని వినతిపత్రం.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 25,** గార్ల రైల్వే స్టేషన్ ఆదాయ వనరులు అనేకం ఉన్నందున నైజం నవాబు నుండి గార్ల రైల్వే స్టేషన్ కు పేరు ప్రఖ్యాతిగాంచిన స్టేషన్లో శాతవాహన లేదా ఇంటర్సిటీ నిలుపుదల చేయాలని, మరియు పూర్వపు ప్యాసింజర్లు ట్రైన్స్ గతం లాగానే పునరుద్ధరణ చేయాలని, గార్ల రైల్వే స్టేషన్ లో ఎలక్ట్రికల్, టాయిలెట్స్, నీటి సౌకర్యం డిస్ప్లే సౌకర్యాలు కల్పించాలని పలు రైల్వే ప్రధాన సమస్యలపై డోర్నకల్ రైల్వే డివిజన్ అధికారి భరతేష్ కుమార్ జైన్, విచ్చేసిన సందర్భంగా మెమోరాండం సమర్పించారు. మరియు గార్ల రైల్వే స్టేషన్ సమీపంలోని అండర్ గ్రౌండ్ బ్రిడ్జి సంపూర్ణంగా మరమ్మతులు చేయనందుకు వెంటనే అట్టి అండర్ గ్రౌండ్ బ్రిడ్జి శాశ్వత మరమ్మత్తులు చేయాలని జీవంజిపల్లి గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గార్ల రైల్వే ప్రయాణికుల కమిటీ తరపున కందునూరి ఈశ్వర్ లింగం పానుగంటి రాధాకృష్ణ కందునూరి శ్రీనివాస్ ఏసు మల్ల రాజశేఖర్ బాదం రాజేష్ మహమ్మద్ అబ్దుల్ బబ్లు బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## బిర్ల ఐలయ్య కీ మంత్రి పదవి రావాలని టెంకాయలు సమర్పించిన యూత్ కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షులు ఇంజ నరేష్

**సి కే న్యూస్ రాజాపేట (మహమ్మద్ జహంగీర్) , జూన్ 25:**



లిఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ రాజపేట మండలంలోని శివాలయంలో శ్రీ పంచముఖ హనుమాన్ స్వామి వారికి కొబ్బరికాయలు మంగళ వారం యువజన కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షులు ఇంజ నరేష్ సమర్పించారు. బీర్ల ఐలయ్య సేవాగుణం కలిగిన నాయకుడు అని ఎమ్మెల్యేగా గెలిచిన నుంచి విశ్రాంతి లేకుండా తన బాధ్యతలు నిర్వహిస్తున్నారని ప్రజలకు చేరువగా ఉండే వ్యక్తి అని కొనియాడారు. కరోనా కష్ట కాలాల్లో ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలు నిలబెట్టినా వ్యక్తి బీర్ల ఐలయ్య అని కొనియాడరు. అలాంటి మంచి నాయకునికి ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి మంత్రి పదవి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ పక్షాన రాజపేట మండలం నుంచి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బల్ల యాదేశ్, మహిళా అధ్యక్షురాలు రేణుక , కేదారి, అంకితీ బాలయ్య ,గౌటే లక్ష్మణ్, కళ్లెం పాండు, బాలరాజు గౌడ్, గాడి పెల్లి శ్రావణ్, జేల్లా బిక్షపతి, మంచాల వీరేశం, ఐలేని నవీన్ కుమార్, యాదగిరి ,కాకల్ల శ్రీకాంత్, శ్రవణ్ కుమార్, రామ్ రెడ్డి, సిద్ధులు ఎన్ఎస్ఏ అధ్యక్షులు శ్రీను ,యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా సోదరీమణులు,యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీర్ల ఐలయ్య అభిమానులు అందరూ స్వామివారికి టెంకాయలు సమర్పించారు.

## బోళ్ల వెంకట్ రెడ్డి ని సన్మానించిన బీమిడి ప్రదీప్ జీ



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జూన్ 25:** నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైన బోళ్ల వెంకట్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బీమిడి ప్రదీప్ జీ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే రైతులకు సరైన న్యాయం జరుగుతుందని, త్వరలో రైతులకు రెండూలక్షల రుణమాఫీ కూడా చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో స్వాములవారి లింగోటం దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్, చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, స్వాములవారి లింగోటం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్ల అయిలన్న గారికి మంత్రి పదవి ఇవ్వలని అధిష్టానాన్ని కోరుతున్న కొలనుపాక యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్




**సి కే న్యూస్ రాజా పేట (మహమ్మద్ జహంగీర్)జూన్ 25** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంత్రి పదవి దక్కాలని కోరుతూ బీర్ల ఐలయ్య వీర అభిమాని కొలనుపాక యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండపల్లి మహేష్ అధిష్ఠానాన్ని వేడుకున్నారు.నియోజకవర్గంలో పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తూ ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు తీసుకు వెళుతున్నటువంటి బిసి బిడ్డ బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి ఇవ్వాలని కోరుకున్నారు.

# పిల్లల పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి....






● రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్

**సి కే న్యూస్ (సంపత్) జూన్ 25:** పిల్లల పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ సూచించారు.మంగళవారం నాడు ఆమె అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి కార్యాచరణపై ప్రణాళిక రూపొందించడం జరిగిందని, చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేయడం జరిగిందని, అంగన్ వాడి సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాలను వివరిస్తూ అంగన్ వాడి టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రతి అంగన్ వాడి కేంద్రంలో ప్లేమ్యాట్ ఏర్పాటు చేయాలని, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని, అంగన్ వాడి కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించుకుంటూ అవసరమైన పనులు చేపట్టాలని తెలిపారు.అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, పోషక లోపం గల పిల్లలను గుర్తించాలని, అంగన్ వాడి టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గమనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు.గ్రామాలలో, పట్టణాలలో ఉన్న ఒకటి నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని,అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని,పిల్లలలో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.వృద్ధుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే, వారికి అందాల్సిన కనీస అవసరాలతో పాటు జీవించే హక్కును కాలరాయడం, దుర్భాషలాడడం భౌతిక హింస ,శారీరక, మానసిక హింసలకు గురి చేసినట్లయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే. గంగాధర్, జిల్లా మహిళా, శిశు, వృద్ధులు, దివ్యాంగ సంక్షేమ అధికారి కృష్ణవేణి,సిడిపిఓ లు పాల్గొన్నారు.

## మాదిగ దండోరా రజ తోత్సవాలను విజయవంతం చేయాలి

తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ



**సి కే న్యూస్ :** తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాలు మేరకు జులై ఏడో తారీఖున జరగబోయే మాదిగ దండోరా రజత ఉత్సవాలను జయప్రదం చేయాలని పల్లెటి లక్ష్మణ్ కోరారు. సంబంధించిన మంగళవారం కరపత్ర ఆవిష్కరణ హుజూర్నగర్ పట్టణ కేంద్రంలోజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి అధ్యక్షతన విడుదల చేయడం జరిగింది. సందర్భంగా జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని. మాట్లాడుతూ 1994 జులై ఏడో తారీఖున ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామం నుండి మొదలైన మాదిగ దండోరా ఉద్యమం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా ఏర్పడి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం ఉద్యమాన్ని ప్రతి గ్రామం మండలం జిల్లావ్యాప్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలంగా ఏర్పడినది. ఈ ఉద్యమంలో అమరులైన సురేందర్ మాదిగ దామోదర్ మాదిగ మహేష్ మాదిగ భారతి మాదిగ 12 మంది అమరులైనారు. 2000 నుండి 2004 వరకు టిడిపి గవర్నమెంట్ లో ఏబిసిడి వర్గీకరణ చేయడం ద్వారా అనేకమంది మాదిగలు ఉద్యోగాలు సంపాదించినారు. 30 సంవత్సరాల ఉద్యమంలో అనేకమంది నాయకులు తమ జీవితాలను త్యాగం చేసినారు రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగబోయేఉత్సవాలు విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రచార కార్యదర్శి రావూరి విజయభాస్కర్ మాదిగ హుజూర్నగర్ టౌన్ అధ్యక్షులు రెడ పంగు రాము.జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె వెంకటేశ్వర్లు మాదిగటౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కస్తాల రవీందర్ టౌన్ ఉపాధ్యక్షులు బండారు శంకర్ టౌన్ ప్రధాన కార్యదర్శి కందుకూరు రాము కస్తాల సైదులు ఎమ్మార్పీ సీనియర్ నాయకులు గుండె పొంగు కృష్ణ పిడమర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలి

● టి.జే.యు మండల అధ్యక్షులు సురారపు నరేష్ డిమాండ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పంపిణీకి నోచుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు.ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య వెంటనే స్పందించి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పంపిణికి శ్రీకారం చుట్టాలన్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి సుధాగాని హరికృష్ణ గౌడ్, పొన్నగాని యాదగిరి, చిలుకూరి మోహన్, ఆవుల సురేందర్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఘనంగా జీడిమడ్ల శ్రీహర్ష జన్మదిన వేడుకలు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జూన్ 25** చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో ఆర్టీసీ కండక్టర్ జీడిమడ్ల కొండల్ పెద్ద కుమారుడు శ్రీ హర్ష జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జీడిమడ్ల కొండల్ మాట్లాడుతూ చెట్లు ఉంటేనే క్షేమం లేకుంటే క్షామం అని అందుకే నా కొడుకు జన్మదిన సందర్భంగా మొక్కలు నాటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమడ్ల శోభ, కాలని వాసులు వంగూరి సురేష్, ఊదరి రవి,బద్రి భార్గవి,బద్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి....




**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 25,** కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి రాష్ట్రంలో అన్ని రంగాల కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నా లో ఆర్.జనార్ధన్ భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేసాడు. కార్మిక వర్గ ప్రయోజనాలు, వారి సంక్షేమం కోసం, ఏమాత్రం కూడా ఆలోచించని బీ జే పీ మోడీ,దేశ కార్మిక వర్గం వీరోచితంగా పోరాడి, అనేక ఆటుపోట్లను ఎదుర్కొని, సాహసోపేతమైన త్యాగాలకు సిద్ధపడి 29 కార్మిక చట్టాలను,పదుల సంఖ్యలో హక్కులను పోరాడి సాధించుకుంటే,నేడు సాధించుకున్న కార్మిక చట్టాలను, చట్టబద్ధ హక్కులను మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి రాగానే రద్దు చేయపూనుకున్నదని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ ఆరోపించారు. మంగళవారం నాడు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం,29 కార్మిక చట్టాలను రద్దు చేసి,కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లుగా ముందుకు తెస్తే వాటిని కార్మికులు తీవ్రంగా నిరసించారని, వాటికీ వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాడారని దాంతో తాత్కాలికంగా వాయిదా వేసిందని,నేడు మూడవసారి అధికారంలోకి రాగానే 4 లేబర్ కోడ్ లను అమలు చేస్తామని బరితెగించి ప్రకటించిందని,మోడీ కార్మిక వ్యతిరేక చర్యలను కార్మికులు ఎక్కడికక్కడ ఎండగడుతూ పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలు పూర్తి అయినప్పటికీ కార్మికులు ఎదుర్కొంటున్న ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని అన్నారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ, మున్సిపల్, కే జీ బీ వీ నాన్ టీచింగ్ వర్కర్స్, మోడల్ స్కూల్,హాస్టల్ వర్కర్స్ ఆశ, అంగన్వాడి,మిడ్ డే మీల్స్ కాంట్రాక్ట్ వర్కర్స్,హమాలీ, ఆటో అండ్ మోటారు రంగ కార్మికులు,భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఐదు షెడ్యూల్డ్ ఎంప్లాయ్ మెంట్ జీ ఓ లను విడుదల చేసి గెజిట్ నోటిఫికేషన్ ను యాజమాన్యాల వత్తిడితో తొక్కిపెట్టిందని,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ జీ ఓ లను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 27 వేలు గా నిర్ణయించకుండా చాలా తక్కువ వేతనాలతో కుదించి వేసిందని అన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు,కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేస్తూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అడ్మిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏ ఓ కు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు మాటూరి లాలయ్య,హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇప్ప బిక్ష పతి, కొంగరి సాయిరాం, ఇక్కిరి కుమార్, తోకల నర్సింహులు, కర్రె గణేష్, చిర బోయిన కొమురయ్య, పుర్మ చంద్రయ్య, భూషోళ్ళ కృష్ణ, తమ్మడి అంజయ్య, సుంచు రాములు, దార యాదగిరి, బరిగే ఆంజనేయులు, పుచ్చుల లక్ష్మీనారాయణ, చిన్నోళ్ల స్వామి, చిన్నోళ్ల జహంగీర్, మోటె రాజు, మోటి ఐలయ్య, గులని శ్రీకాంత్, పుచ్చుల శంకర్, ఉడత మల్లేష్, పుచ్చుల సహదేవుడు, పుచ్చుల నరసింహులు, చిక్కుడు మల్లేష్, దేవరుప్పుల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన లింగరాజు పల్లి కాంగ్రెస్ కార్యకర్తలు.

గ్రామ శాఖ అధ్యక్షులు. బోడిగే నర్సింహ ఆధ్వర్యంలో .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుని ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు భారీ ఎత్తున పాల్గొని పాలాభిషేకం చేసినారు. నాయకులు మీడియాతో మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల.పంట రుణమాఫీ నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు పాలాభిషేకం చేసినామని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ గ్రామ శాఖ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## వెంటనే మోడల్ స్కూల్ కు పూర్తిస్థాయి వార్డెన్ ను నియమించాలి

– ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని లోతుకుంట మోడల్ స్కూల్ ను ఏ ఐ ఎస్ ఎఫ్ మరియు ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది.
ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ పలు సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ సంయుక్తంగా మాట్లాడుతూ మోడల్ కాలేజీలో రెగ్యులర్ వార్డెన్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా హాస్టల్లో కనీస వసతులు ఫ్యాన్లు లైట్స్ టాప్స్ పని చేయక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే పూర్తిస్థాయి వార్డెన్ నియమించాలని వారు డిమాండ్ చేశారు
పూర్తిస్థాయి వార్డెన్ లేకపోవడంతో విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనీసం భోజనం కూడా సరిగా ఉండకుండా భోజన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు
డైట్ చార్జీలు ఒక విద్యార్థికి ఒక రోజుకు 33 రూపాయలు కేటాయించడంతో 33 రూపాయలతో నాణ్యమైన భోజనం అందడం లేదని కనీసం ఒక్కో విద్యార్థికి 65 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు
7 మండలాలకు ఒకరే ఎంఈఓ ఉండడం వలన విద్యాశాఖ నిర్లక్ష్యం కనబడుతుందని అన్నారు
మోడల్ స్కూల్ కు క్రొత్తగా వేసిన సి సి రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయకుండా పిఆర్ఏఈ సుగుణాకర్ రావు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని అన్నారు విద్యార్థులకు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులుబూడిద సాయి చరణ్, ఎస్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు




## ప్రజా పాలన దరఖాస్తుదారులను సత్వరమే పరిష్కరించాలి

● డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ
● ప్రజా పాలన దరఖాస్తులను సత్వరమే డిసిసి మాజీ ఉపాధ్యక్షులు మన్సూర్ అలీ అన్నారు.



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 25**
హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్ ప్రజలు పడుతున్న బాధలు వివరించి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం 28-12-2023 నుండి 06-01-2024 వరకు రాష్ట్రంలోని ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులు వార్డుల వారీగా స్వీకరించి దరఖాస్తులలో నమోదు చేసిన తప్పులను సరి చేసుకోవటానికి మొదటిసారి రెండవసారి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవకాశం కల్పించింది. కానీ వివిధ కారణాల వలన చాలామంది పేదలు ప్రభుత్వ ఉచిత పథకాలకు అర్హులు కాక జీరో కరెంటు బిల్లు రాక గ్యాస్ రాయితీ అందక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రతిరోజు తిరుగుతున్నారు. మరల దరఖాస్తులు చేసుకుంటున్నారు.అలాగే ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న పేదలకు నేటి వరకు ప్రభుత్వ కార్యాలయాల నుండి ఓటిపి కూడా రాలేదని ప్రజా పాలన దరఖాస్తులు ఆన్లైన్లో ఓకే అయిన వాటికి ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో తప్పుగా నమోదైన వాటిని సరిచేసుకునే అవకాశం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వితంతు వృద్ధాప్య దివ్యాంగుల పెన్షన్లకు దరఖాస్తులు చేసి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు అట్టి దరఖాస్తులను ఆన్లైన్ చేయకపోవడం వలన నేటి వరకు కూడా వారికి పెన్షన్లు మంజూరు కాలేదని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పేద ప్రజలకు న్యాయం చేయాలని వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విష జ్వరాలు ప్రబలకుండా నీటి నిల్వలు లేకుండా పూర్తిస్థాయిలో పట్టణంలో శానిటైజేషన్ పనులు చేపట్టాలని దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోలపుడి యోహాన్ గొట్టేముక్కల రాములు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ బంగారం బ్యాంక్ లో పెట్టి లక్షలు లోన్ ఎత్తిన వ్యక్తులు అరెస్టు



## రిమాండ్ కు తరలించిన సిఐ చరమందరాజు

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 25 నకిలీ బంగారం బ్యాంక్ లో పెట్టి లక్షలు లోన్ తీసుకున్న వ్యక్తులను హుజూర్ నగర్ సిఐ చరమందరాజు అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం వైకుంఠ పురం కు చెందిన కేశవరపు రాజేష్ తండ్రి సైదయ్య మరియు ఇంకా ఏడు మంది వ్యక్తులు గరిడేపల్లి మండలం రాయిని గూడెం గ్రామంలో గల బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ లో నకిలీ బంగారం పెట్టి అక్రమంగా గోల్డ్ లోన్ తీసుకొని %=౦%. 53.89,000/- (అక్షరాల యాభై మూడు లక్షల యనభై తొమ్మిది వేల రూపాయలు) తీసుకున్న వ్యక్తులపై బ్యాంక్ వారు చేసిన పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేపట్టగా ఇట్టి విషయంలో నిందుతులను పట్టుబడి చేసిన విషయంలో నిందితులు %గూ%-1 కేశవరపు రాజేష్ %వా/శీ% సైదయ్య, వయసు. 29సం //లు, కులం: వడ్రంగి, వృత్తి. గోల్డ్ స్మిత్, %=/ూ% వైకుంఠ పురం గ్రామం, నేరేడుచర్ల మండలం. %గూ%-2 కేశవరపు వర్శిత భర్త రాజేష్, వయసు. 22 సం //లు, కులం వడ్రంగి, వృత్తి. గృహిణి,గ్రామం వైకుంఠ పురం గ్రామం, నేరేడుచర్ల మండలం.

%గూ%-3 కొమెరపూడి వెంకటాచారి తండ్రి నారాయణ చారి, వయసు.58 సం!!లు, కులం. వడ్రంగి, వృత్తి. కార్పెంటర్, గ్రామం చింతకుంట్ల గ్రామం, నేరేడుచర్ల మండలం

%గూ%-4 కణితి సాయిరాం తండ్రి సూర్యచారి, వయసు. 19సంలు, కులం. వడ్రంగి, వృత్తి. గోల్డ్ స్మిత్, గ్రామం వైకుంఠ పురం గ్రామం నేరేడుచర్ల మండలం.

%గూ%-5 యర్రగోర్ల పరుశురాం తండ్రి దర్గయ్య, వయసు. 28 సం!!లు, కులం. యాదవ్, వృత్తి. గోల్డ్ స్మిత్, గ్రామం ధర్మాపురం, మాడ్గులపల్లి మండలం నల్గొండ జిల్లా

%గూ%-6 దోనేటి ముఖేష్ తండ్రి సైదులు, వయసు. 22 సంలు, కులం. ముదిరాజు, వృత్తి. గోల్డ్ స్మిత్, గ్రామం షాబ్ నగర్, మిర్యాలగూడ పట్టణం.

%గూ%-7 మోత్కూరి సూర్య తండ్రి పరిపూర్ణ చారి, వయసు. 30సం లు, కులం. వడ్రంగి, వృత్తి. కారు మెకానిక్, గ్రామం శ్రీ నగర్ కాలనీ సూర్యపేట పట్టణం.

%గూ%-8 జిల్లేపల్లి నరేందర్ తండ్రి జానయ్య, వయసు. 49 సంలు, కులం, కంసాలి, వృత్తి. గోల్డ్ అప్రయిజర్, గ్రామం బొమ్మకల్లు గ్రామం మాడ్గులపల్లి మండలం,

కేసు వివరాలు

: కేశవరపు రాజేష్ తండ్రి సైదయ్య, వయసు. 29సం //లు, కులం వడ్రంగి,

వృత్తి. గోల్డ్ స్మిత్, వైకుంఠ పురం గ్రామం, నేరేడుచర్ల మండలం. అనునతను గోల్డ్ వర్క్ నేర్చుకొని తదుపరి మిర్యాలగూడ లో రాజేష్ గోల్డ్ వర్క్స్ అని షాప్ పెట్టి తరువాత నష్టాలు రావడంతో అతని అప్పులు తీర్చడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలి మరియు నెల్లూరు ల నుండి నకిలీ బంగారు కట్టు (గొలుసు) తయారు చేయించి ఎవరికీ అనుమానం రాకుండా అట్టి బంగారం పై హాల్ మార్క్ %ఖణవీ% 916 ముద్ర వేపించి గరిడేపల్లి మండలం రాయిని గూడెం గ్రామంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా లో పని చేసే బ్యాంక్ అప్రయిజర్ జిల్లేపల్లి నరేందర్ కు మరియు రాజేష్ కు గల పాత పరిచయంతో అతనితో మాట్లాడి నేను తీసుకవచ్చే బంగారం నిజమైనంది అని నువ్వు ధృవీకరిస్తే నాకు మేనేజర్ గారు లోన్ మంజూరు చేయడం జరుగుతుంది. లోన్ మంజూరు అయ్యాక అట్టి లోన్ లో నీకు కొంత ఇస్తాను అని చెప్పడంతో అట్టి బ్యాంకు లో గోల్డ్ అప్రైజర్ జిల్లేపల్లి నరేందర్ ఒప్పుకున్నాడు అప్పటినుండి రాజేష్ తన పేరు మీద మరియు అతని భార్య వర్షిత మరియు అతని చుట్టాలు కొమెరపూడి వెంకటాచారి కనితి సాయిరాం మరియు అతని స్నేహితులు అర్ర గొర్ల పరశురాములు దోనేటి ముఖేష్ మోతు కూరి సూర్యల చేత నకిలీ బంగారం పెట్టించి బ్యాంకులో అప్రైజర్ నిజమైన బంగారం అని ధ్రువీకరించడంతో బ్యాంకు సిబ్బంది వారి అందరి పేర్ల మీద లోన్లు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి వ్యక్తులు ఆ రోజు అనగా 25- 6 -24 న నేరేడుచర్ల మండలం వైకుంటపురం గ్రామంలోని ఏ వన్ కేశవరపు రాజేష్ తండ్రి సైదయ్య ఇంటి వద్ద ఉన్నారు అని నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ వారు పట్టుబడి చేసి వారి అందరిని అరెస్టు చేసి మంగళవారం రిమాండ్ నిమిత్తం గౌరవ న్యాయస్థానం హుజూర్నగర్ నందు హాజరు పరిచయం అయినది

# 25 జూన్ 1975 - భారత చరిత్రలోనే మాయని మచ్చ (ఎమర్జెన్సీ).





సంగారెడ్డి జిల్లా, సీకే న్యూస్ : సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి బిజెపి కార్యాలయంలో నిరసన సభ మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

జూన్ 25. ఈ దేశ రాజ్యాంగ గౌరవానికి అంకితమైన వారికి, భారత ప్రజాస్వామ్య సాంప్రదాయాలపై విశ్వాసం ఉన్న వారికి జూన్ 25 మరపురాని రోజు.

కాంగ్రెస్ భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, దేశాన్ని జైలుగా మార్చి, ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అణచిన ఆ చీకటి రోజులకు ఈరోజుకు 50 సంవత్సరాలు పూర్తి కావస్తుంది. ఆ చీకటి రోజులను భారతదేశపు నవ తరం ఎన్నటికీ మరచిపోదు. అని సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు కాన్స్టెన్సీ ఇన్చార్జ్ రాజేశ్వర రావు డిస్పాండే తోట చంద్రశేఖర్ రవిశంకర్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ కి దారి ఇవ్వండి

- దూద్ బాయ్ పాఠశాల విద్యార్థుల వినతి
- ప్రభుత్వ బడులలో మౌలిక వసతులు కరవు
- పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి
- సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్





సికె న్యూస్:సర్కార్ బడులను బలోపేతం చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రభుత్వ బడుల పరిశీలన కార్యక్రమంలో భాగంగా నేడు మెట్టుగూడ, దూద్ బాయ్ లోని ప్రాథమిక పాఠశాలను సిపిఐ శ్రేణులతో కలిసి సందర్శించడం జరిగింది .ఈ సందర్భంగా కాంపల్లి శ్రీనివాస్ సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి మాట్లాడుతూ దూద్ బాయ్ ప్రభుత్వ పాఠశాలకు సరియైన రోడ్డు, అదేవిధంగా ప్రధాన దారి లేకపోవడంతో స్కూలుకు వెళ్లేందుకు విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మరోపక్క సరైన మౌలిక వసతులు లేక తల్లిదండ్రులు ప్రవేట్ స్కూల్ వైపు మొగ్గ చూపుతున్నారు. దీంతో ఫీజుల భారంతో పేద వర్గాల విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేస్తున్నారు. బస్తీ ప్రజలంతా స్కూలుకు సరైన రోడ్డు మార్గం, ప్రధాన ద్వారం,మౌలిక వసతులు కల్పిస్తే బస్తీ పిల్లలంతా చదువుకునేందుకు వీలుంటుందని, కావున ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలని కోరారు. స్కూల్లో అందించే మధ్యాహ్న భోజనం అత్యంత నాసిరకమైనదని రుచి లేని పప్పు పెడుతున్నారని దీంతో అనేకమంది పిల్లలు పోషకాహార లోపానికి గురవుతున్నారని, కావున ప్రభుత్వం ప్రభుత్వ బడులలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఆర్ ఓ వాటర్, ఏర్పాటు చేయాలని , పిల్లలకు సరిపడా తరగతి గదులను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫీజుల పేరుతో విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ప్రవేట్ పాఠశాల ఆగడాలను కట్టడి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొమురెల్లి బాబు, యాదగిరి, చందర్,గౌరి నాగరాజ్, శ్రీహరి, బిక్షపతి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి



సీకే న్యూస్ :మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వ్యాప్తంగా ధరణిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున కీసర మండలంలోని ఆర్డీవో కార్యాలయం సందర్శించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్ణీత గడువులోగా ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. రెవెన్యూ అధికారులతో పాటు ఆపరేటర్లను కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి, వారిపై చట్టపరంగా క్రిమినల్ కేసులు పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వానాకాలం పంటల సాగుపై అవగాహన...




- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



జూన్ 25, సంగారెడ్డి జిల్లా, సీకే న్యూస్ అన్నదాతలకు సాగులో సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం 'రైతు నేస్తం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింద ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.

మంగళవారం కొండాపూర్ మండల కేంద్రం లోని రైతు వేదిక భవనం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నారు.

అందులో భాగంగా ప్రథమంగా నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతులకు లబ్ధి చేకూరుతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడడం జరిగింది.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పేరు పైన ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు.

వానాకాలం లో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివారణ ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతోపాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయాలనీ వ్యవసాయ అధికారుల ను ఆదేశించారు.

కొండాపూర్ రైతు వేదిక నందు నిర్వహించినటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి అంబికా సోని, వ్యవసాయ అధికారులు గణేష్, ప్రతిభ, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మందమర్రి మార్కెట్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు



సీకే న్యూస్ :మొట్టమొదటిసారిగా పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ గా లోక్ సభలో అడుగుపెట్టిన యంగ్ డైనమిక్ లీడర్ గడ్డం వంశీకృష్ణ ప్రమాణ స్వీకారం సందర్భంగా మందమర్రి మార్కెట్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విజయోత్సహంలో వేడుకలు జరుపుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు మందమర్రి మార్కెట్లో గల కార్యకర్తలకు,ప్రజానీకానికి,వర్తక వ్యాపారులకు స్వీట్స్ పంచి పెడుతూ,టపాకాయలు కాలుస్తూ ఎంపీ గడ్డం వంశీకృష్ణ మీద తమ అభిమానాన్ని ఆకాశమే హద్దులుగా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంపెల్లి సమ్మయ్య, మంద తిరుమల్ రెడ్డి, పైడిమల్ల నర్సింగ్, సట్ల సంతోష్ గౌడ్,పాషా, రాము, రాయబారక్ కిరణ్, ఏడు కోళ పవన్ కుమార్,వేముల శ్రీనివాస్ ,ఎర్ర రాజు, ఇసాక్, జావిద్ ఖాన్, రంజిత్ గౌడ్, ఆడెపు వేణు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం వినతి పత్రం



సీకే న్యూస్ :పటాన్చెరు గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి వర్యులు - తెలంగాణ గారు 7-03-2024న బాబు జగ్జీవన్ రామ్ భవనము ను దళిత మాదిగ సంఘాల సమక్షంలో ప్రారంభించడం జరిగింది. మూడు నెలలు అవుతున్న ఇప్పటివరకు మాదిగ సామాజిక వర్గానికి ఈ భవనం వినియోగించుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. ఇప్పటికైనా ఈ భవనమును ప్రజలు వాడుకునే విధంగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచాలని అదనపు సంచాలకులు ఎస్సి సంక్షేమశాఖ అధికారిని ని,%ణణ ాజ% సంక్షేమ శాఖ అధికారిని కోరుతూ గడ్డ యాదయ్య మాదిగ:వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం-%ఐమీూ% వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## రకుల్ ప్రీత్ సింగ్ అద్భుతమైన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లతో అభిమానులను ఆకర్షిస్తుంది



# కియారాలో కసి పట్టుదల కనిపిస్తోంది!





బాలీవుడ్ టూ టాలీవుడ్ కియారా అద్వానీ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు జర్నీ రెండు భాషల్లోనూ దేదీప్యమానంగా సాగిపోతుంది. గేమ్ ఛేంజర్ విజయం సాధిస్తే అమ్మడి రేంజ్ అంత కంతకు రెట్టింపు అయిపోతుంది. ఇదే సమయంలో తెలివైన నిర్ణయాలతో ముందడుగు వేస్తుంది. కమర్శి యల్ చిత్రాలతో పాటు సాహసోపేతమైన పాత్రలకు సైతం సై అంటోంది. వాస్తవానికి కియారా లో ఆ క్వాలిటీ ముందు నుంచి ఉంది. కెరీర్ ఆరంభంలో బోల్డ్ పాత్రలకు సైతం సై అని బాలీవుడ్ ని షేక్ చేసింది. అది చూసి కియారాలో ఇంత తెగింపు ఉందా? అని అంతా సక్సెస్ తర్వాత మాట్లాడుకున్నారు. ప్రస్తుతం అమ్మడి ఖాతాలో చాలా సినిమా లున్నాయి. ఇటీవలే ప్రతిష్టాత్మక ఫ్రాంచైజీ డాన్ -3 లోనూ హీరోయిన్ గా ఎంపికైంది. దీంతో కియారా యాక్షన్ వరల్డ్ లోకి అడుగు పెట్టినట్లు అయింది. ఇంతవరకూ ఈ తరహా పాత్రలు పోషించలేదు. అవకాశం రాకపోవడంతో ఆ ఛాన్స్ తీసుకోలేదు. ఇకపై తానేంటో చూపిస్తానంటూ రంగంలోకి దిగుతుంది. ఈ సందర్భంగా కియారా కెరీర్ ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. యాక్షన్ సినిమాలు ఇంత వరకూ చేయలేదు. ఇక ఆ సమయం వచ్చేసింది. ప్రేక్షకుల ముందుకు నాలో కొత్త కోణాన్ని తీసుకొస్తున్నా. ఓ నటి గా విభిన్నమైన పాత్రలు చేస్తూ ..నటిగా నీకు అలాంటి పాత్రలే సరైనవని ప్రపంచం అనుకునేలా చేయాలి - అంటోంది. కియారా వ్యాఖ్యల్ని బట్టి కెరీర్ పరంగా ఆమె ఎలాంటి ఆలోచనలతో ఉందో అర్ధమవుతుంది. నటిగా ఉన్నత శిఖరాలు చేరాలి అన్న కసి పట్టుదల ఆమె మాటల్లో కనిపిస్తుంది. గేమ్ ఛేంజర్ లోనూ కియారా పవర్ ఫుల్ రోల్ పోషిస్తుంది. అయితే ఆ పాత్ర గురించి ఎక్కడా రివీల్ చేయడం లేదు. ఇది అమ్మడికి తొలి పాన్ ఇండియా చిత్రం. శంకర్ సినిమా హిట్ అయితే ఎలా ఉం టుందో? చెప్పాల్సిన పనిలేదు. ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ అయిపోతుంది. శంకర్ బ్రాండ్ తో మార్కెట్ లో తిరుగులేని ఛాన్సులు దక్కించుకునే అవకాశం ఉంది.



ఫ్యాషన్ ఔత్సాహికురాలు హెబా పటేల్ హాట్ గాంభీర్యం

# యానిమల్ కోసం త్రిప్తి దిమ్రీ పారితోషికం?



కవ్వించే అందం.. వేడెక్కించే వలపు ఉంటే గ్లామర్ ఇండస్ట్రీలో రాణించడం కష్టమేమీ కాదు. అదృష్టం కోసం కొన్నాళ్లు వెయిట్ చేయాలేమో కానీ, ఎవ్రీ డాగ్ హ్యాజ్ ఏ డే! అని ఇక్కడ ప్రూవ్ అవుతుంది. అలాంటి ఒక రోజొచ్చింది త్రిప్తి దిమ్రీకి. యానిమల్ సినిమాలో స్ట్రైకింగ్ లుక్స్ కిల్లింగ్ యాటిట్యూడ్ తో కుర్రకారు గుండెల్లోకి దూసుకుపోయిన ఈ బ్యూటీ ఇప్పుడు వరుసగా లక్షల్లో అడ్వాన్సులు అందుకుంటోంది. ఇప్పటికే నాలుగైదు చిత్రాలకు కమిటైన ఈ బ్యూటీ, వాణిజ్య ప్రకటనల ఆదాయం కూడా పెంచుకుంది.

యానిమల్ విడుదల తర్వాత, త్రిప్తి డిమ్రీ నిజమైన సంచలనంగా మారింది. త్రిప్తీ ఇంటర్వ్యూల కోసం ఈరోజు మీడియా సైతం పడిగాపులు పడుతోందంటే అర్థం చేసుకోవాలి. ఈ క్రేజ్ ని ఎన్ క్యాష్ చేస్కోవడంలో త్రిప్తి తెలివైన ఎత్తుగడలతో ముందుకు సాగుతోంది. త్రిప్తి ప్రస్తుతం భూల్ భూలయ్యా - ఆషికి 3 రూపంలో కొన్ని పెద్ద ప్రాజెక్ట్‌లను చేజిక్కించుకుంది. ఇప్పటికే వాటిలో ఒక సినిమా షూటింగ్ ప్రారంభించింది. తదుపరి సందీప్ వంగా- ప్రభాస్ కాంబో మూవీ స్పిరిట్ లోను ఈ భామ నటించే అవకాశం ఉంది. చేతిలో ఇతర ఆఫర్లు ఉన్నాయి.

అయితే త్రిప్తి దిమ్రీ ఒక్కో సినిమా కోసం ఎంత మొత్తం అందుకుంటోంది? యానిమల్ కోసం ఎంత అందుకుంది? అంటూ చర్చ సాగుతోంది. తాజా సమాచారం మేరకు సందీప్ రెడ్డి వంగా -రణబీర్ ల యానిమల్‌లో అతిథి పాత్ర కోసం త్రిప్తికి 40 లక్షలు చెల్లించినట్లు తెలుస్తోంది. యానిమల్ ఘనవిజయం తర్వాత త్రిప్తి ఫేమస్ అయింది. ఇప్పుడు చాలా పెద్ద మొత్తం డిమాండ్ చేస్తోందని సమాచారం. కార్తీక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో అనీజ్ బాజ్మీ దర్శకత్వం వహిస్తున్న %--%భూల్ భూలైయా 3%--% లో చిన్న పాత్ర కోసం త్రిప్తికి కోటి పారితోషికం చెల్లిస్తున్నారని కథనాలొస్తున్నాయి. ఇలాంటి క్రేజీ ఆఫర్లు ఇంకా తన ఖాతాలో చాలా ఉన్నాయి. పెద్ద సినిమాల్లో పెద్ద పాత్రల్లో ఆఫర్లు దక్కితే 2 కోట్లు అంతకుమించి అందుకునే ఛాన్సుందని కూడా కథనాలొస్తున్నాయి.